సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 12, సెప్టెంబర్ 2024 8 పేజీలు

# అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలి

## ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 11: ఇటీవల పాలేరు, ఆకేరు, మున్నేరు వరదల ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాల్లో పునరుద్ధరణ, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్‌తో ఎంపీ సమావేశమయ్యారు.

2లో



# అకాల వానలతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుంది

- నష్టపోయిన రైతుల జాబితాలను సిద్ధం చేసి కలెక్టర్‌కు పంపించాలి
- భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా పాడైపోయిన రోడ్లను తాత్కాలిగా రిపేర్ చేయాలి
- రేషన్ సరఫరా సక్రమంగా చేయని డీలర్లను తొలగిస్తాం
- భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు పంటలపై అవగాహన కల్పించాలి
- అధికారులు వరదలు రాకముందే సమాచారాన్ని సేకరించాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)- అకాల వానల కారణంగా నష్టపోయిన రైతులకు, నివాస గృహాలకు నష్ట పరిహారం అందించి రైతంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.పంటలు వేసి నష్టపోయిన రైతుల జాబితాలను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన జిల్లా కలెక్టర్ కు పంపించాలని మంత్రి తెలిపారు. భద్రాద్రి ఏజెన్సీలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం సబ్ కార్యాలయంలో వరదల వలన నష్టపోయిన పలు రకాల పంటలపై ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని శాఖల శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

2లో




# సబ్ స్టాఫ్ టూ సీఈఓ

కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్11): మండలంలో విశాల సహకార పరపతి సంఘం కల్లూరు లో అక్రమార్కులకు అడ్డా గా మారింది. అధికారులను సైతం పక్కదోవ పట్టించి ఉన్నత స్థాయిలో అధికారం చేలాయిస్తున్నాడు..ఓ అధికారి. ఆ అధికారి 2006 నుండి విశాల సహకార పరపతి సంఘం లో సబ్ స్టాఫ్ గా విధులు నిర్వహిస్తున్నాడు.ఇక్కడ పని చేసే సీఈవో చారి పదవీ విరమణ పొందగా అతని స్థానంలో స్టాఫ్ అసిస్టెంట్గా ఉన్న పరిమి పుల్లారావు సీఈవో అర్హత కలిగి ఉండగా ఆ సిఈఓ ప్లేస్ లో సబ్ స్టాఫ్ గా ఉన్న వ్యక్తిని డైరెక్టుగా సిఈఓ అన్నాట్లు పాలకవర్గం తీర్మానం చేసింది. అసలు కథ ఎంటంటే సబ్ స్టాప్ గా విధులు నిర్వహించేవారు డైరెక్ట్ గా సిఈఓ ఐయ్యే చాన్స్ లేదు .

2వ పేజీలో...

- అక్రమ పద్దతిలో సిఈఓ భాద్యతలు.
- సినియర్‌ని పక్కన పెట్టి జూనియర్ కు ప్రమోషన్
- కమిషన్‌లో కక్కుర్తి..
- పది లక్షలకుపైగా కమిషన్ నొక్కిన అధికారి

# వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం



వివరాలు 2లో..

ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 11: ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం బుధవారం జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి. నియాల్ కన్నన్, డా. శ్రీ శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది.



# హైడ్రా కాంగ్రెస్ హైడ్రామా

## ఎంపి రఘునందన్‌రావు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ ప్రజలు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి బిజెపి పార్టీకి లక్షలాది ఓట్లు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అవలంభిస్తున్న "హైడ్రా" అనే భూతాన్ని చూపించి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిలిపివేసిందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు విమర్శించారు.

4వ పేజీలో...



# టీజీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్

పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ మండలంలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను, వంటగది, స్నానాల గదులు, డార్మెటరీ గ్రౌండ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు.

2వ పేజీలో...

# సబ్ స్టాఫ్ టూ సీఈఓ

మొదటి పేజీ తరువాయి

కానీ కల్లూరు విశాల సహకార పరపతి సంఘంలో మాత్రం డైరెక్ట్ గా సబ్ స్టాట్ నుండి సిఈఓ అయ్యారు.ఇతని కంటే సినియర్ ఉన్న అతన్ని పక్కన పెట్టి, సిఈఓ పదవి ఇవ్వటం వెనుక రాజకీయ జోక్యం తో అర్హత లేకపోయిన ఇచ్చారనే వాదన వినిపిస్తుంది.పాలక వర్గం కూడా జూనియార్ కే మొగ్గు చూపారు.దీంతో విశాల సహకార పరపతి సంఘంలో ఎమి జరుగుతుందో తెలియక ప్రజలు అయోమయం పడుతున్నారు. అయితే దొడ్డి దారిన సిఈఓ అయిన అధికారి పై ఉన్నతదికారులకు కల్లూరు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చెయ్యటంతో అధికారులు కల్లూరు వ్యవసాయ పరపతి సంఘం వద్ద ఎంక్వైరీ చేశారు.ఎంక్వైరీ అధికారులను కూడా ఆ మేధావి పక్కదోవ పట్టించాడు.నేను జాయిన్ అయ్యినప్పుడే క్లర్క్ గా జాయిన్ అయ్యానని, సబ్ స్టాబ్ గా కాదని వాగ్మూలం ఉచ్చారు.ఎంక్వైరీ అధికారులను సైతం బురిడి కొట్టించే ప్రయత్నం చేశాడు. కానీ ఫలించలేదు.2006 నుండి ఆ మేధావి సర్వీస్ రికార్డు పరిశిలించటంతో సీఈవో అబద్దాలు చెబుతున్నాడని ఎంక్వైరీ అధికారులు నిర్ధారించుకున్నారు.పక్కదారిన సిఈఓ అయిన అధికారిపై ఉన్నదాధికారులకు నివేదిక అందించారు ఎంక్వరి అధికారులు. ఎంక్వైరీ అధికారులు ఇచ్చిన నివేదికను ఉన్నాధికారులు చూసి చూడనట్లు వ్యహరించి పక్కదారిన సిఈఓ ఐన మేధావి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో, సిఈఓ ఉన్నాదాధికారులను సైతం తన దారికి తెచ్చుకున్నాడని తోటి ఉద్యోగులు,కల్లూరు ప్రజలు గుస గుస లాడుతున్నారు. అయితే ఇందంతా ఒక ఎత్తు.ఆ సబ్ స్టాప్ సిఈఓ అయినప్పటి నుండి ధాన్యం కొనుగోలు సేకరణ కి వచ్చే కమిషన్ ఎమైందో తెలియదు.ప్రభుత్వం తరుపున ధాన్యం కొనుగోలు చేసినప్పుడు విశాల సహకార పరపతి సంఘానికి కమిషన్ పడుతుంది.ఆ కమీషన్ సిఈఓ తో పాటు మిగతా ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉంది.కానీ ఇక్కడ దొడ్డి దారిన సిఈఓ అయిన ఘనుడు ఒక్కడే సుమారు11 లక్షలకు పైగా కమీషన్ ను నొక్కేశాడని పలువురు ఆరోపణ చేశారు.కనీసం తోటి ఉద్యోగులకు పైసా కూడా ఇవ్వలేదు.దీంతో తోటి ఉద్యోగులు బాండ్ పేపర్ పై ధాన్యం కొనుగోలుకు వచ్చిన కమీషన్ డబ్బులు సిఈఓ ఒక్కడే తీసుకున్నాడని అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో అక్రమ పద్దతిలో సిఈఓ ఐన అధికారి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ఫిర్యాదు చేసిన ఇద్దర్ని విధుల నుండి తోలగించారు.దీనిని బట్టి అక్రమ పద్దతి లో సిఈఓ అయిన మేధావి రెంజ్ ఇట్లే అర్ధం అవుతుందని ,అధికారులకు ఇచ్చే ముడుపుల కోసమే ఆ అధికారిని సిఈఓ గా చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అక్రమ పద్దతిలో సిఈఓ అయిన అధికారిని విధుల నుండి తోలగించి చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు పై వచ్చిన సుమారు 11 లక్షల రూపాయాల కమీషన్ ను అతని వద్ద నుండి రాబట్టాలని కల్లూరు ప్రజలు కోరుకుంటున్నారు. మేధావి అధికారిపై వచ్చిన అబియోగాలపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే....

# వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం





మొదటి పేజీ తరువాయి

మొదటి బృందం కూసుమంచి మండలం భగత్ వీడు, ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు, తనకంపాడు, కస్నా తాండ, తిరుమలాయపాలెం మండలం రాకాశితండా గ్రామాల్లో, రెండో బృందం కూసుమంచి మండలం మల్లాయిగూడెం, భద్రు తాండ, పాలేరు, ఎర్రగడ్డ తాండ గ్రామాల్లో పర్యటించి, భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. గ్రామాల్లో ఇసుక మేటలు, మట్టి తో నిండిన పొలాలు, కొట్టుకుపోయిన వంతెనలు, రోడ్లు, దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పొలాల్లో జరిగిన నష్టం, తిరిగి సేద్య యోగ్యంగా పొలాన్ని తయారుచేయుటకు అగు ఖర్చును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ (విపత్తు నిర్వహణ) రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ లు పర్యటించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందం పర్యటన సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను చూపిస్తూ, భారీ వర్షాలు, వరదలు సృష్టించిన విలయాన్ని బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వానలతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుంది





మొదటి పేజీ తరువాయి

భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాడైపోయిన భవనాలు ఏమైనా ఉంటే వెంటనే ఇంజనీర్ల చేత తనిఖీ చేయించి వాటిని కూలగొట్టాలని, అలాగే పంటలు మునిగితే సైంటిస్టుల చేత రైతులకు సలహాలు సూచనలు అందించి భూసార పరీక్షలు చేయించి అనుకూలమైన పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని , పశువులు కోళ్లు మేకలు, గొర్రెలు నష్టం జరిగితే వెంటనే వాటి వివరాలు కూడ పంపిస్తే ప్రభుత్వము వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు.. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా రోడ్లు ఎక్కడైనా డ్యామేజ్ జరిగితే టెంపరరీగా రోడ్లు వేయాలని, గత వారం రోజులుగా కురిసిన వానలకు వచ్చిన వరదలకు 14 గ్రామాలలో రోడ్లు డ్యామేజ్ జరిగినట్లు సమాచారం అంది వెంటనే వాటి ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ పంపించాలని, అన్ని మండలాల్లోని కల్వర్టులు బ్రిడ్జిలు ఫోటోగ్రఫీ చేయించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వరదలు రాకముందే ముందస్తు సమాచారము తెలుసుకోవాలని, ఇంద్రావతి ప్రాణహిత ఎగువ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టుల ద్వారా వచ్చే ప్రమాదాన్ని ముందుగానే గమనించి రిపోర్టు తయారు చేయాలని, భద్రాచలంలో నూతనముగా నిర్మిస్తున్న గోదావరి కరకట్ట పై భాగంలో కాని, క్రింది భాగంలో కానీ ఎక్కడ ఇండ్ల నిర్మాణం చేపట్టకూడదని సూచించారు. వరదల సమయంలో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా అన్ని ప్రాంతాలలో పల్లె పట్టణం, అనే తేడా లేకుండ, భద్రాచలంనుండి వాజేడు వరకు ఎక్కడ మంచినీటి సమస్య రాకూడదని తప్పనిసరిగా మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు సరఫరా సక్రమంగా అందించాలని తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లోనే కాక అన్ని మండలాల్లో ఉన్న ఆరోగ్య ప్రాథమిక కేంద్రాల్లో డాక్టర్లు వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని,గర్భిణీ స్త్రీలను ముందుగానే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి చికిత్సలు చేయించాలని, సరిపడ మందులు ఏరియా ఆసుపత్రిలో సిద్ధంగా ఉండాలని, ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. సివిల్ సప్లై ద్వారా అన్ని మండలాలలో బఫర్ స్టాకు సిద్ధంగా ఉంచాలని, డి ఆర్ డి ఏ డిపోల ద్వారా రేషన్ సరఫరా సక్రంగా అందాలని డీలర్లు ఎవరైనా తప్పు చేస్తే వారిని తొలగించి మహిళా గ్రూపులకు ఆ బాధ్యత అప్పగించాలని ఆయన పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలీసు రెవెన్యూ ఐటీడీఏ ఇతర శాఖల అధికారులు దుమ్ముగూడెం, చర్ల, మండలాల్లోని 16 గ్రామాలకు వరద ముంపు అధికంగా ఉన్నందున పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ముందుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని పాఠశాలల పట్ల ఐటీడీఏ పీవో ప్రత్యేక బాధ్యత వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డిఓ దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సెక్టరల్ అధికారులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్



మొదటి పేజీ తరువాయి

ఆవరణలో మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సిబ్బందిని పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తామని, తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ స్వరూపరాణి, ప్రిన్సిపల్ మైథిలి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విన్సెంట్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అన్నారు. మౌళిక వసతుల కల్పనకు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణకు అంచనాల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇళ్లతో పాటు రైతుల వ్యవసాయ భూములకు కూడా నష్ట%శీ% వాటిల్లిందని, దీనిపై సర్వే చేసి, గణా%శీ%కాలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఇప్పటికే బాధితులకు పలు రకాలుగా అండగా నిలిచిందని, తన వంతుగా కేంద్ర%శీ% నుంచి కూడా నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్రియ విద్యాలయం, ఏకలవ్య పాఠశాలల్లో పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. కొత్త రైల్వే లైన్ కు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు. ఆనతరం మున్నేరు వరద భాదితుల సహాయార్థం రామంతపూర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వైస్ చైర్మన్, ఎంపీ రాంసహాయం రఘురామరెడ్డి గారి ఆధ్వర్యంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది స్వచ్ఛందంగా విరాళంగా అందజేసిన చెక్కును కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి సాయి జాహ్నవిని పరామర్శించిన టిపిసిసి అధికార ప్రతినిధి మానవతరాయ్



**బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన పాత్రికేయులు పల్లంటి రమేష్ కుమార్తె సాయి జాహ్నవి గతి కొద్ది రోజులుగా హైదరాబాద్ ప్రముఖ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి కోటూరి మానవతరాయ్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోరుకుంటావని చిన్నారి సాయి జాహ్నవి తెలిపారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

## కార్పెంటర్ కాలనీ గణేష్ మండపం వద్ద భారీ అన్నదానం

### మాజీ వైస్ ఎంపీపీ ధారాకు ఘన సన్మానం





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని కార్పెంటర్ కాలనీలో ప్రతిష్ఠించిన గణేష్ మండపం వద్ద బుధవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు రోజులుగా భక్తులచే పూజలు అందుకుంటున్న గణనాథుని మండపంలో నిత్యం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించి గురువారం నిమజ్జన కార్యక్రమం చేపడుతున్న గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ క్రమంలోనే కార్పెంటర్ కాలనీవాసులు, గణేష్ మండపం ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావును శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే జారెను కలిసిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి



**దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్) –** అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణను గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జిల్లా అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే జారేతో చర్చించారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని వికలాంగుల సౌకర్యార్థం భవిత కేంద్రాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యేకు విద్యాశాఖ అధికారి ప్రతిపాదించారు. స్పందించిన ఎమ్మెల్యే జారే వికలాంగుల భవిత కేంద్రం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ దిశలోనే జిల్లా కలెక్టర్ తో చర్చించి నిధుల సమీకరించి నియోజకవర్గంలో వికలాంగుల బయట భవిత కేంద్రాన్ని ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జారెను కలిసిన వారిలో సెక్టోరియల్ ఆఫీసర్ ఎస్ కే సైదులు, ఎంఈఓ లక్ష్మి ఉన్నారు.

## 13నంబర్ బస్తీ సీపీఎం శాఖా కార్యదర్శిగా సర్వన్ కుమార్ ఎన్నిక



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక 13 వ నంబర్ బస్తీ లో కూకట్ల శంకర్ నగర్, లక్క రాజేశ్వరరావు ల ప్రాంగణం లో మునిగంటి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మహా సభలో 13వ నెంబర్ బస్తీ సిపిఎం శాఖ కార్యదర్శిగా సర్వన్ కుమార్ ఎన్నికైనట్లు సీపీఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు. శాఖ మహ సభలో పాల్గొన్న అబ్దుల్ నబి మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులను సింగరేణి యే తీయాలని తద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి,అవకాశాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రతిరోజూ మిషన్ భగీరథ నీళ్ళు,పారిశుధ్యం పనులు చేపట్టాలని కోరారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన బస్తీలలో కేంద్ర బొగ్గుశాఖ మంత్రి కిషన్ రెడ్డికి ఇచ్చే వినతి పత్రం కోసం సంతకాల సేకరణ చేయాలని పార్టీ మండల శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు,ముని గంటి లక్ష్మీ, సర్వన్ కుమార్, ఎన్ శ్రీనివాస్, పీ లక్ష్మీ,సుజాత,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం రోజున డిజె సౌండ్స్ నిషేధం, అతిక్రమిస్తే కఠిన చర్యలు

### ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)-** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాను సారం ఇల్లందు డిఎస్పి చంద్రబాను ఆధ్వర్యంలో ఈనెల 17న మంగళవారం వినాయక నిమజ్జనం జరుగనున్న సందర్భంగా ఇల్లందు పరిధిలోని వినాయక నిమజ్జనం మండలి నిర్వాహక కమిటీ వారికి డీజే సౌండ్స్‌ను ఉపయోగించ రాదని తెలియజేశారు. నిబంధనలను అతిక్రమించిఎవరైనా డిజె సౌండ్స్‌ను ఉపయోగిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఇల్లందు పట్టణ సీఐ బత్తుల సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం బత్తుల సత్యనారాయణ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ వినాయక నిమజ్జనం రోజున గంజాయి సేవించిన విక్రయించిన, మద్యం తాగి అల్లర్లకు పాల్పడి ప్రశాంతతను దెబ్బతీసిన వారిపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఎటువంటి అపసృతులు జరగకుండా గణేష్ నిమజ్జన నిర్వాహకులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన రోజున పెద్ద గణేష్ ప్రతిమలను భద్రాచలం లోను, చిన్న ప్రతిములను ఇల్లందులోని లలితాపురం చెరువులో నిమజ్జనం చేయాల్సిందిగా ఆయన కోరారు. గంజాయి,మాదగ ద్రవ్యాలు వాడుతూ పట్టుబడిన వారిపై కఠినమైన శిక్షలు అమలు చేయబడుతుందన్నారు. గణేష్ నిమజ్జన సందర్భంలో ప్రధాన రహదారుల లో ఒకవైపు వెళుతూ మరొకవైపుకు పాదాచారులకు వాహనదారులకు దారి ఇచ్చే విధంగా చూడాలని మండల నిర్వాహకులను ఆయన కోరారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో నయా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### ఘనంగా 76వ తెలంగాణ విలీన దినోత్సవం



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) –** నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ 76వ విలీనదినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం నాయకులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి స్థూపం వద్ద వారోత్సవాలని అయన ప్రారంభించారు. తొలుత ఎర్ర జెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాలులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో అయ మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎంఐఎం సైతం ముస్లీంలను ఊచకోత కోశారని తప్పుడు ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని, సెప్టెంబర్ 11 సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందార్లు, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాబోధన నిషేదం, వెట్టి చాకిరి, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దారిద్ర్యం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంటున్నాయని అన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ అమరుడు కోమారి రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ అటవీ శాఖఅమరవీరుల దినోత్సవం





**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)-** అశ్వాపురం అటవీ శాఖ కార్యాలయంలో జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఫారెస్ట్ సిబ్బంది అందరూ కలిసి అశ్వాపురం ఫారెస్ట్ ఆఫీసు నుండి అశ్వాపురం మెయిన్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరారు. అనంతరం వారు జగదాంబ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా సెప్టెంబర్ 11వ తేదీన జాతీయ అటవీశాఖ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నమన్నారు. ఎందరో అటవీ శాఖలో విధి నిర్వహణలో భాగంగా పనిచేస్తున్నటువంటి అధికారులు తమ ప్రాణాలు అర్పించారని వారు చేసిన సేవలను కొనియాడుతూ అదేవిధంగా వన్య మృగాలను వేటగాళ్ల చేతిలో బలికాకుండా కాపాడుటంతో పాటు, అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో ఉపయోగపడతాయని మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. అదే క్రమంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న సమయంలో వేట కొడవళ్ళు దాడిలో జిల్లాలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మృతి చెందారని, ఇదే రీతిలో ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. మేధావులు విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు అటవీశాఖ అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అటవీ అమరవీరుల స్మరణసభ దినోత్సవం నిర్వహిస్తుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం రేంజ్ పరిధిలో డిప్యూటీ రేంజ్ఆఫీసర్లు, సెక్షన్, ఎఫ్‌బిఓ, ఏబి ఓ, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కాంగ్రెస్ హైడ్రామా : ఎంపి రఘునందన్‌రావు








మొదటి పేజీ తరువాయి

బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుండి భారీ బైక్ ర్యాలీ తో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి జై తెలంగాణ జై భారత్ నినాదాలతో కొత్తగూడెం క్లబ్ చేరుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు అభివందనాలు తెలియజేశారు. ఎంపీ ఎలక్షన్లలో ఖమ్మం జిల్లాకే లక్ష 1,18,000 ఓట్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కమల వికాసానికి తోడ్పడుతున్న జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు... ఎన్నో రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చకుండా హైడ్రా అనే భూతం చూపి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేసింది హైడ్రా అనేది మంచిదే అయినా ప్రకృతిని ప్రకృతి వనరులని కాపాడడం ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ నే అనుమతులు ఇచ్చిన అధికారులకు అప్పుడు ప్రభుత్వంలో ఉన్నవారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు కొత్తగూడెం నుండి కొవ్వూరు లైన్ ఏర్పాటు చేయడానికి వెంటనే సౌత్ సెంట్రల్ జిఎం తో మాట్లాడి ఈ యొక్క ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకుని ఈ సర్వే కార్యక్రమం ఎక్కడి వరకు వచ్చిందని వివరాలు తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని గురించి అప్డేట్ తీసుకొని మీ జిల్లా అధ్యక్షుడికి తెలియజేస్తానని వివరించారు. భద్రాద్రి జిల్లా అంటేనే చైతన్యం ఉన్న జిల్లా అని తప్పకుండా కొత్తగూడెం నియోజకవర్గంలోని 27 వేల ఓట్లు ఇచ్చిన మీకు ప్రతి బూత్ కి 200 సభ్యత్వం చేసి అగ్ర భాగాన నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు అందరూ కొత్త, పాతని తేడా లేకుండా ముందుకు సాగి ఈ జిల్లాని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అగ్రక్రమంగా నిలబెడతారని ఆ విధంగా అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రంగాకిరణ్ మాట్లాడుతూ ఈ జిల్లా లో భారతీయ జనతా పార్టీ అధికారం లేకపోయినా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి సమస్యలు వచ్చినా కార్యకర్తలు అందరిని కాపాడుకుంటానని జిల్లాలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని దానికి కార్యకర్తలందరూ సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓటర్ నమోదు జిల్లా ప్రబారి శ్రీవర్ధన్ రెడ్డి, సహ ప్రబారి రాజేష్, జిల్లా కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్, తాటిపాము ఐలయ్య, ముసలయ్య, బైరినిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండురంగచార్యులు, ముసుకు శ్రీనివాసరెడ్డి, బానోత్ విజయలక్ష్మి, కుంజా ధర్మ, పోడియం బాలరాజు, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్, రాష్ట్ర జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, సభ్యత్వ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని పలు కుటుంబాలను డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య బుధవారం పరామర్శించారు. ఈక్రమంలో మొండికుంట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొందా బత్తుల ఉపేందర్ గుండెకు శాస్త్ర చికిత్స చేయించుకున్న ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో పదిరావూరి శ్రీనివాసచారి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినతో కుటుంబ సభ్యులను పరామర్శించి, మల్లెల మడుగు గ్రామానికి చెందిన బలగాని జగన్నాథం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన దశదినకర్మలకు హాజరైవారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్కు వీరారెడ్డి ద్విచక్ర వాహన యాక్సిడెంట్లో చేతికి ఆపరేషన్ చేయించుకున్న ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, ముత్తినేని శ్రీనివాస్, మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, యువజన నాయకులు, పర్వత నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజీ కొత్తూరు రేషన్ సమస్యపై అధికారులతోచరవాణిలో మాట్లాడిన ఎమ్మెల్యే



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బీసీ కొత్తూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మొండికుంట గ్రామానికి వచ్చి రేషన్ తీసుకోవాలంటే ఐదు కిలోమీటర్లు రావాల్సి వస్తుందని గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ, కమటం నరేష్, యువజన నాయకులు పర్వత నరేష్, గతంలోఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన శాసనసభ్యులు అశ్వాపురం తాసిల్దార్ కి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు కాలయాపన చేయడంతో మరల తాసిల్దార్‌తో చరవాణిలోమాట్లాడి రేషన్ సమస్యను మరల పునరావృతం కాకుండా తక్షణమే పరిష్కరించాలని, సమస్య ఏదైనా ఉంటే ఉన్నతాధికారులతో మాట్లాడుతానని ఆయన తెలియజేశారు.

## గణనాథుడిని దర్శించుకున్న మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని శివ కాంప్లెక్స్ లో ప్రతిష్టించిన గణనాథుడిని మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను అందుకున్నారు. ఈ క్రమంలోనే మండపం వద్దకు విచ్చేసిన భక్తులను ఆయన ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి తోపాటు మీసేవ యజమాని ఉదయగిరి శివ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** –మండల పరిషత్ కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం మండల స్థాయి అధికారులతో అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రైతులకు రుణాలు అందజేయాలి




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** సకాలంలో రైతులకు రుణాలు అందజేయాలని రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు కాచనపల్లి ఎస్బిఐ బ్యాంకు ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.
ఈ ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయని రాజు, గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు మాట్లాడుతూ కాచినపల్లి బ్యాంకులో చాలా తక్కువ మంది రైతులకు రుణమాఫీ జరిగిందని ,రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగి రుణం చెల్లించడంలో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సకాలంలో రైతులకు బ్యాంకు రుణాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. పాత రుణాలన్నీ మాఫీ చేసి కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని కోరారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాచినపల్లి బ్యాంకులో సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉందని ఎక్కువ మంది సిబ్బందిని నియమించి బ్యాంకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై లీడ్ బ్యాంకు అధికారులను కూడా కలవనున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ డివిజన్ నాయకులు బొర్రా వెంకన్న, గొగ్గల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, గణేష్ ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార మాసోత్సవాల్లో చిన్నారులకు అన్నప్రాసన్న



వైరా.సూర్యమేజర్ న్యూస్:ఃం-
మండల పరిధిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల రెబ్బవరం అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ కే రోహిణి ఆధ్వర్యంలో బుధవారం పోషకాహార మాసోత్సవ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ బిజాన్ బి చేతులు మీదుగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లులకు, పిల్లలకు పౌష్టికాహారం ఎని మియా,కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు జిల్లా మహిళా ఇంచార్జ్ చైర్మన్ షేక్ సమీన్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్య క్రమం లో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు,మహిళా హెల్ప్ లైన్ సఖి టీం మెంబెర్ ఎం సుమలత,టీచర్లు కంచర్ల భాగ్యలక్ష్మి,కె. రోహిణి,కే అన్నపూర్ణ, గర్భిణీలు,బాలింతలు,పిల్లల తల్లులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు కిట్లు పంపిణీ చేసిన మండల బిజెపి నాయకులు....



కూసుమంచి సూర్య మేజర్...
మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలి చారు. కూసుమంచి బీజేపీ నాయకులు కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో వరదల వల్ల సర్వం కోల్పోయిన కుటుంబాలకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి ,బండి సంజయ్ కుమార్ లు పంపిన నిత్యావసర సరుకుల కిట్లను కూసుమంచి బీజేపీ నాయకత్వం ఆధ్వర్యంలో బాధితులకు కిట్లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బజ్జూరి మల్లారెడ్డి , మండల నాయకులు హాట్యా నాయక్ ,దాసరి వెంకటేశ్వర్లు ,గుండా ఉపేందర్ రెడ్డి ,గడ్డం వెంకటేశ్వర్లు ,వడ్డెంపూడి నరేష్ ,సోమనపల్లి వెంకన్న ,మహేంద్ర నాయక్ ,కోడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, సూర్య బ్యూరో
గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఇన్స్‌పెక్టర్ రమేష్, స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న పాల్గొన్నారు.

# రేచర్ల యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

## -అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు

వైరా.సూర్యమేజర్ న్యూస్:ఃం-
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో రేచర్ల యూత్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకనీ జైపాల్ ,వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, దర్నా రాజశేఖర్, మిట్టల్లి నాగి, కట్ల సంతోష్ ,రేచర్ల శ్రీకాంత్ ,రేచర్ల రాముడు, రేచర్ల వెంకటేష్, రేచర్ల నాగేశ్వరావు, నంద్రు నాగరాజు, రేచర్ల సత్యం తదితరులు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమంలో ప్రజలకు అన్నం వడ్డించారు .ఈ సందర్భంగా రేచర్ల యూత్ అండ్ రేచర్ల బజార్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వాయించుకుంటామని వినాయక చవితి అంటే మా ప్రాంత ప్రజలకు ఎంతో సంతోషంగా ఒక ధైర్యంగా ఉంటుంది అలాంటి పండుగను జరుపుకోవడం ఎప్పటినుంచో ఆనవాతిగా వస్తుందని, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన



కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం పాల్గొని గణపతి ని పూజించారని తెలిపారు . ఈ కార్యక్రమంలో రేచర్ల సైదులు కాంపాటి సత్యనారాయణ రేచర్ల విశ్వనాథం రేచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాకాసితండకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

## -.80 కుటుంబాలకు బట్టలు పంపిణీ

వైరా.సూర్యమేజర్ న్యూస్:ఃు
ఆకేరు వరదల వలన ముంపుకు గురైన సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రాకాసితండకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. బుధవారం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన తిరుమలాయపాలెం మండలం, తిప్పారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని రాకాసితండను మార్పు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సందర్శించి తండాలో నివాసం ఉంటున్న 80 కుటుంబాలకు బట్టలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఆకేరు వరదల వలన రాకాసితండ మొత్తం పూర్తిగా ధ్వంసం అయిందని, గ్రామస్తులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నేటికీ రాకాసితండ గ్రామస్తులు రాత్రిపూట పునరావాస కేంద్రంలోనే ఉంటున్నారని తెలిపారు. వరదలతో పంట భూములు, వేసిన పంటలు, మోటార్లు, ఇళ్ళు, ఇంట్లో వస్తువులు అన్ని పూర్తిగా దెబ్బతిన్నాయని, బియ్యం, ధాన్యం, కోళ్ళు మేకలు, పశువులను కోల్పోయారని అన్నారు. మానవతా



దృక్పథంతో వరద బాధితులకు ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, బాషా, రాకాసితండ గ్రామస్తులు పోతుగంటి రాదాకృష్ణ, పోతుగంటి స్వరూప, పోతుగంటి సిద్దయ్య, పోతుగంటి రవి, పోతుగంటి బ్రహ్మయ్య, పోతుగంటి రామయ్య, విజయ్, బానోత్ మోహన్, బానోత్ దాసు, భుక్య దేశీయ, బానోత్ బిక్కు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలి

## - గ్రామ స్థాయి సిపిఎం మహాసభలు ప్రారంభం, - జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్

కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్11):
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ రైతు భరోసా పథకాలు అమలు కోసం ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం గంపల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, ఎకరానికి 15 వేలు రైతు భరోసా ఇస్తానని హామీ ఇచ్చారు అన్నారు. తీరా అధికారం చేపట్టి అమలు చేయడానికి వచ్చేసరికి నిబంధనలు పెట్టటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం పెట్టిన షరతులు వల్ల కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందని మిగిలిన 60 శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై సగం రోజులు గడిచిన నేటికీ రైతు భరోసా ఊసే లేదని ఆరోపించారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ పార్టీ వస్తే అన్ని విధాల న్యాయం జరుగుతుందని ఆశపడి కాంగ్రెస్ ఓటు వేశారన్నారు. శరత్ లేకుండా రుణమాఫీ రైతు బరో సామాలు చేయాలని



డిమాండ్ చేశారు. జిల్లాలో వరదలు వచ్చి చాలామంది సర్వం పోగొట్టుకున్నారని వారిని ఆదుకునే ప్రయత్నంలో భాగంగా సిపిఎం పార్టీ శక్తి మేరకు కృషి చేసి అండగా నిలిచిందన్నారు. జిల్లాలోని ప్రజలు మానవతా దృక్పథంతో బాధిత ప్రజలకు అండగా నిలబడాలని తమ వంతు సహాయాల అందించాలని కోరారు. సిపిఎం పార్టీ గ్రామస్థాయి మహాసభలు ఈ నెల నుండి ప్రారంభమయ్యాయి అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాష్ట్ర మహాసభలు వరకు వరుసగా మూడు నెలల పాటు జరుగుతాయని కేంద్ర కమిటీ మహాసభలు చెన్నైలో జరుగుతాయని అన్నారు. ఆయా గ్రామాల్లో సిపిఎం పార్టీ గ్రామ మహాసభలు నిర్వహించి నూతన కమిటీలను ఎన్నుకోవాలి అన్నారు. మహాసభలు జయప్రదం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, మండల కమిటీ సభ్యులు ముదిగొండ అంజయ్య, నాయుడు చంద్రావు, సామినేని హనుమయ్య, దోమతోటి పుల్లయ్య,వల్లెబోయిన రామనాథం,మోదుగు వెంకయ్య,సామినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీలో ప్రజలను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

### – విజేతలకు బహుమతులు పంపిణీ



వైరా.సూర్యమేజర్ న్యూస్::–

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు టీచర్స్ కాలనీ కొలువు దీరిన వినాయకుని విగ్రహం వద్ద జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్ యువ నాయకుడు గ్రాంధీ ప్రవీణ్ కుమార్ వినాయక విగ్రహం వద్ద జరుగుతున్న సాంస్కృతి కార్యక్రమాలను చూసి విజేతలకు బహుమతులు అందించేందుకు అక్కడికి పలువురు నాయకులను ఆహ్వానించారు. ఈ సాంస్కృతి కార్యక్రమాలను తిలగించేందుకు వైరా లోని పరువులు నాయకులు అక్కడ పాల్గొని వినాయకుని ఉగ్రవాద ప్రత్యేక పూజలు నిర్వహించారు .పూజలు నిర్వహించిన వారిలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, కట్ల సంతోష్ ,అనుమొలు భాస్కరరావు, మిట్టపల్లి రాఘవరావు, మెటపోతుల సురేష్ ఉన్నారు.ఈ ఈ పోటీలో విజేతలగ నిలిచిన కర్నాటి సవ్య, బండారి జితిన్,హన్సీక లకు బహుమతులు అందజేశారు.

## గణేష్ మండపాల్లో ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక పూజలు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పెనుబల్లి మండలం లంకపల్లి, ఎరుగట్ల, రామచంద్ర పురం, లంకా సాగర్ గ్రామాల్లో గణేష్ నవరాత్రుల వేడుకల్లో భాగంగా శ్రీ మహా గణపతి మండపంలోని పూజా కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## అడవి మల్లెలలో పోషణ మాస వేడుకలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పెనుబల్లి అడవి మల్లెల గ్రామంలో పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని పోషక ఆహారంపై తల్లులకు,గర్భిణీ స్త్రీలకు, బారింతలకు, సిడిపిఓ నిర్మల జ్యోతి అవగాహన కల్పించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అందించవలసిన పోషకాహారం గురించి డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ మొహర్నిసా బేగం,అనురాధ, పాఠశాల అధ్యాపకులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వరద నష్టం ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బృందాలు పర్యటన...

### –సిపిఎం, తెలంగాణ రైతు సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బృందానికి వినతి...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో పాలేరు జలాశయానికి వచ్చిన భారీ వరదలకు పాలేరు అలుగు ప్రాంతంలో పంటపొలాలు దెబ్బతిన్నాయి. అలాగే మండలంలో భారీ వర్షాలకు పంటలు దెబ్బ తిన్న విషయం తెలిసిందే. బుధవారం మండలంలో భారీ వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న పంటలను నష్ట అంచనాను వేయడానికి రెండు కేంద్ర బృందాలు మండలంలో పర్యటించారు. ఒక బృందం మండలంలోని పాలేరు అలుగు ప్రాంతంలో వరదల ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బృందం సభ్యులకు మండలంలో రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఇందులో వరి, మిర్చి పత్తి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని అలానే రైతుల కరెంటు మోటార్లు, కరెంటు వైర్లు వరదలకు దెబ్బతిని మోటర్లు కూడా ఇంతవరకు రైతులకు దొరకలేదని, రైతులకు తిరని నష్టమే కల్పించాలని వీటిని కూడా బృందం సభ్యులు పరిశీలనలోకి తీసుకోవాలని వారు కేంద్ర బృందాలను కోరారు. అనంతరం కేంద్ర బృందం సభ్యులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతులకు ప్రతి ఎకరాకు రూ .50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని, పంట పొలాల్లో ఇసుక మేటలు, భూమి కోతకు గురైన భూములకు అదనంగా మరో రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని, కేంద్ర బృందం సభ్యులకు వినతి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సెక్రటేరియట్ సభ్యులు శీలం గురుమూర్తి, తోటకూరి రాజు మల్లెల సన్మతరావు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, తెలంగాణ గిరిజన సంఘం పాలేరు నియోజకవర్గ కన్వీనర్ మూడు గన్య నాయక్, జిల్లా నాయకులు హలవత్ నర్సింహారావు,హలవత్ రవి, ఉపేందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్ణబాబు,పందిరి వీరారెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :–

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి తో మంజూరి అయిన సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం ఎర్రుపాలెం,తక్కెళ్ళపాడు, రేమిడిచర్ల,పెగళ్ళ పాడు, మీనవోలు,జమలాపురం, మాముసూరు, ఇనగాలి, చొప్పకట్లపాలెం, బుచ్చిరెడ్డిపాలెం,భీమవరం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ కమిటీ తో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా రూ.7.38.500 ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల ఐదువందల రూపాయల అందజేసినారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, బండారు నరసింహారావు, మండల సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎస్.కె ఇస్మాయిల్, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు దేవరకొండ రాజీవ్ గాంధీ, శీలం వెంకటరామిరెడ్డి, నన్నపనేని రామారావు,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీబాషా, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, పురుషోత్తం రాజు,క్లస్టర్ ఇన్చార్జిలు గుడేటి బాబురావు,సగ్గుర్తి వెంకట నారాయణ, మండల నాయకులు సగ్గుర్తి ముత్యాల రావు,మహిళా నాయకులు టి.సరోజిని,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## హెల్పింగ్ హాట్సాఫ్ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల సరుకులు పంపిణీ





ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):

హెల్పింగ్ హాట్స్నాట్ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పారా ఉదయ్ కుమార్, పారా సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఖమ్మం మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో, సర్వం కోల్పోయి నిరాశ్యులైన ప్రజలకు 400 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి విపత్తు ఎప్పుడు జరగలేదు... చదువుకునే పిల్లల పుస్తకాలు సరుకులు పాడైపోవడం కొట్టుకుపోవడం జరిగింది. ప్రభుత్వాలు గాని స్వచ్ఛంద సంస్థలు గాని ఆదుకోవాలని, పరిశుభ్రంగా వీధులు ఉండాలని అలాగే స్వచందా సంస్థలు గాని ప్రభుత్వాలు గానీ నిత్యవసర సరుకులు పంపిణీ చేసేటప్పుడు తీసుకున్న వాళ్ళు ఎక్కువ మంది తీసుకుంటున్నారు లేని పేదవాళ్లకు అందట్లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార ఉదయ్ కిరణ్ ,రమణ ,కుమార్ ,శివ రాకేష్ దత్త ,రాంప్రసాద్ ,శిరిడి సాయినాథ్ ,రాజేష్ ,పృధ్వి , రఫీ .హెల్పింగ్ హార్ట్స్ టీమ్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయికి ఎంపికైన కోకో జట్టు



**– శుభాకాంక్షలు తెలియజేస్తున్న పొంగులేటి మాధురి**

**– రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు ఖమ్మం జిల్లా జట్టు ఎంపిక.**

**– క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాట్లు చేసిన పీఎస్ఆర్ ట్రస్ట్**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 11 :** ఖో .ఖో.అసోసియేషన్, పి ఎస్ ఆర్ .చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి 415 మంది క్రీడాకారులు బాలబాలికలు హాజరైనారు .వారితో పాటు వ్యాయామ దర్శకులు 50 మంది వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ కలిసి పట్టణంలో గల మినీ స్టేడియం క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కోకో క్రీడా ఎంపికలో ఖమ్మం జిల్లా కోకో బాల బాలికల జట్ల ఎంపిక చేయడం జరిగినది. ఎంపికలలో 15 మంది బాలికలను 15 మంది బాలురును ఇద్దరు కోచ్ కం మేనేజర్ ఎంపిక చేయించి 13, 14, 15 వ తేదీలలో హైదరాబాదు మౌలాలిలో నందు జరుగు 34 వ, తెలంగాణ రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో పాల్గొనటానికి ఖమ్మం జిల్లా జట్టుని ఎంపిక చేయడం జరిగింది ఈ కోకో క్రీడల ఎంపికలలో పాల్గొన్న 415 మంది క్రీడాకారులకు ఉచిత భోజన వసతిని పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ , ఆయన సతీమణి పొంగులేటి మాధురి ముఖ్య అతిథిగా హాజరై , రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేటటువంటి జిల్లా జట్టుని ప్రత్యేకంగా అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాల్సిందిగా ఆశీర్వదించినారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య ,జాయింట్ సెక్రటరీ పుణ్యపుర్తి నరసయ్య ,మహిళా విభాగ ఇన్చార్జ్ రమాదేవి ,ఏజెన్సీ ఏరియా ఇన్చార్జెస్ ఎస్ రామారావు, ఎస్ ప్రసాద్, బి కృష్ణ ,పి పవన్ కుమార్ , సీనియర్ వ్యాయామ దర్శకులు కే రాధాకృష్ణ ,బి భీమ,దుర్గారెడ్డి ,ఎన్ ఐ ఎస్ కోచ్ బి శ్రీనివాస్ ,సిహెచ్ కృష్ణయ్య, శ్రీదేవి ,మాలిని ,రాజకుమారి,వీరు టెక్నికల్ కమిటీలో వ్యవహరించినారు, ఇక్కడ ఇంకా 45 మంది పిడి. పి ఈ టి లు హాజరైనారు .ఎంపికల నిర్వహణ కన్వీనర్. గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత , కల్లూరు మండల విద్యాశాఖ అధికారి ఎం దామోదర వర ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ వారి యొక్క సహాయ సహకారాలు అందించి వచ్చినటువంటి క్రీడాకారులకు విందు పసందైన భోజనం అందించడం జరిగినది. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందించటం జరిగిందన్నారు.

# కల్లూరులో విరాళాలను సేకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**– చిన్న కోరుకొండి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దాతలు నుంచి విరాళాలను సేకరిస్తున్న దృశ్యం**

**– ఖమ్మంలో గల మున్నేరు వరద బాధితులకు విరాళాలు సేకరణ**






**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 11 :** ఇటీవల అకాల కురిసిన భారీ వర్షాలు వల్ల ఖమ్మంలో గల మున్నేరు వరద బాధితులకు చేయూత నిచ్చే క్రమంలో కల్లూరు లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బుధవారం దాతలు నుండి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ,దయానంద్ విజయకుమార్ల పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున సేకరించిన విరాళాలను, బాధితులకు నేరుగా కలిసి వారికి అట్టి సేకరించిన విరాళాలను అందజేయటం జరుగుతుందని ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజా దేవి మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పెద్దబోయిన శ్రీనివాసరావు, ఎస్కే ఉస్మాన్ ,తురబ్ అలీ, ప్రముఖ దర్జీ ( టైలర్) బైర్ల కాంతారావు, నల్ల గట్ల కిషోర్, ఆళ్లకుంట నరసింహారావు, ఆయూబ్ ,మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విరివిగా పాల్గొన్నారు. చిన్న కోరుకొండి గ్రామం లో చిన్న కోరుకొండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కార్యదర్శి సిబ్బంది ఇంటింటా తిరిగి ఖమ్మంలో గల మున్నేరు వరద బాధితులకు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ , ప్రముఖులు విశ్రాంతి ఉద్యోగి ఏ ఎస్ ఐ కుమ్మరి రామారావు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో గణేష్ మండపాలలో అన్నదానం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి 11) సింగరేణి కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం, మేకలతండాలోని గణేష్ మండపాల వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు. మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. యాదవ బజార్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో వ్యాపారులు నూకల శ్రీధర్, దుస్స సతీష్, ఇందుర్తి సురేందర్ రెడ్డి, భూక్య రవి, దసానియా హనుమాన్ సింగ్, వీరభద్ర సింగ్, తిరుమల్ సింగ్, హుస్సేన్, జర్పుల కిషోర్, పోతు రవికుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో విరాళాలు సేకరించిన అధికారులు ....



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబరు1 1)ఖమ్మం జిల్లాలో వరద బాధితు లకు కారేపల్లి మండల అధికారులు బుధవారం విరాళాలు సేకరించారు. కారేపల్లి ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది కలిసి నా ఖమ్మం కోసం నేను బ్యానరుతో విరాళాలను సేకరించారు. దుకాణాల వద్ద కు వెళ్ళి విరాళాలను సేకరించారు. ఈసందర్భంగా ఎంపిడివో రమేష్ మాట్లాడుతూ వరదలతో ఖమ్మం అతులాకుతలం అయిందని తోటి వారికి మన వంతుగా విరాళాలు ఇచ్చి అందుకోని మానవత్వాన్ని చాటుకుందామన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి బీ.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కడవరకు కమ్యూనిస్టుగా నిలబడిన నాయకుడు భీమా

**–ప్రజాచ్మైతన్యమే కమ్యూనిస్టుల కర్తవ్యం**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 11) స్వార్థం పెనవేసుకున్న సమాజంలో కడవరకు కమ్యూనిస్టుగా నిలబడి వాంకుడోత్ భీమా ధన్యజీవి అని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండ బోయిన నాగేశ్వరరావు, కారేపల్లి మండల కార్యదర్శి కే.నరేంద్ర లు కొనియాడారు. బుధవారం కారేపల్లి మండలం చీమలపాడుకు చెందిన సీనియర్ నాయకులు వాంకుడోత్ భీమా వయోభారంతో మృతిచెందారు. అయన మృతదేహాంపై సీపీఐ(ఎం) నాయకులు పార్టీ పతాకాన్ని ఉంచిన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ప్రజలను చ్మైతన్య చేయటం ద్వారా వారి జీవన గమనాన్ని సరైన మార్గాని చూపటమే కమ్యూనిస్టుల కర్తవ్య మన్నారు. చీమలపాడు ప్రాంతంలో ప్రజాసమస్యలపై నిత్యంపోరాడిన చరిత్ర భీమా దన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఇచ్చిన హామీలపై సీపీఐ(ఎం) నిలదీస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రాచబంటి పుల్లయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్, అజ్మీర రాందాస్, కుమారుడు వాంకుడోత్ రామకోటి, హర్జా, భీమా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టు బ్యాడ్జీలు వితరణ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 12 :** పట్టణంలో స్థానిక శాంతి నగర్ లోని ఎంపీపీస్ కల్లూరు హెచ్ డబ్ల్యూ వెస్ట్ నందు విద్యార్థిని విద్యార్థులకు విలువైన బెల్ట్, టై, బ్యాడ్జి లను స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్ వితరణ చేశారు. అనంతరం కొండూరి మీడియాతో మాట్లాడుతూ, పాఠశాల లో పిల్లలు విద్య పరంగా దిన దినాభివృద్ధి చెందుతూ, అందరూ సమాన మైన భావన తో క్రమ శిక్షణ గా మెలగాలని ఆకాక్షించారు. తదుపరి ఖమ్మంపాటి నాగేశ్వర రావు రిటైర్డ్ ( సెక్రటరీ), కనకపూడి జయరాజు పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయి కి వెళ్లి స్థిరపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రత్న మాధురి ,జి సుధీర్ , ఎస్ డి ఎస్ అధ్యక్షులు కె వీరాస్వామి కె శ్రీనివాసరావు , కె వీరేంద్ర , ఎ అనిల్ , శివ కృష్ణ , ఆర్ సీతారాములు , కె విశ్వనాథం , ఐసీడీఎస్ మహిళా ఉపాధ్యాయులు కె జయమ్మ , కె పద్మ , ఎం సతీష్ , శాంతి నగర్ పెద్దలు, శాంతి నగర్ యూత్ , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**SWARNA BHARATHI**
**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)**
**UGC -Autonomous**
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002

**FACULTY RECRUITMENT**

Applications are invited from the eligible candidates for the position of Professors / Associate Professors / Assistant Professors in the Departments of **CSE, CSE (AI & ML), CSE (DS), ECE, EEE, English, Maths, Physics, Chemistry, MCA & MBA.**

Salary as per AICTE norms, interested candidates can send their resumes to principal@sbit.ac.in. within 10 days .

Dr. G. Raja Kumar, M. Tech., Ph.D., Principal
Sri G. Krishna, M.Sc., M.Ed., Chairman

Place: Khammam

# నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తాం

**-భద్రాచలం ఐటీడీఏ పిఓ బి, రాహుల్..**





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-**

నర్సింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తామని ఐటీడీఏ పిఓ బి, రాహుల్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీఎంహెచ్ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు నర్సింగ్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న నర్సింగ్ విద్యార్థినిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. బుధవారం భద్రాచలంలోని పీఎంహెచ్ హాస్టల్ ను ఆయన సందర్శించి హాస్టల్లోని పరిసరాలు డార్మెటరీ డైనింగ్ హాల్ పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్ పై ఉందని పిల్లలు సెల్ ఫోన్లు గాని ఇతర మాదకదవ్యాలు గానీ వాడకుండా చూడాలని, త్వరలో పిఎం హెచ్ హాస్టల్ శాశ్వత భవనం నిర్మాణం చేపడతామని అందుకు అనువైన స్థలం గుర్తించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ ప్రాంగణంలోని నర్సింగ్ కాలేజీని సందర్శించి కాలేజీలోని పరిసరాలు డార్మెటరీ వంటశాల టాయిలెట్లు బాత్రూంలు తనిఖీ చేశారు. 40 మంది శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. విద్యార్థినిలను ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లి తీసుకురావడానికి ఇబ్బంది కలుగుతుందని డాక్టర్లు పిఓ దృష్టికి తీసుకొని రాగా మరమ్మత్తు లో ఉన్న అంబులెన్స్ వెంటనే మరమ్మతులు చేయిస్తామని అన్నారు. అలాగే కాలేజీలో కరెంట్ సమస్య, లీకేజీలు ఏమైనా ఉంటే రిపేర్ చేయిస్తామని, సెప్టిక్ ట్యాంక్ పెయింటింగు, కరెంటు , ఆర్వో ప్లాంట్ ,వాష్ రూమ్ డోర్స్, మెయిన్ గేట్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ లకి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి తనకు సమర్పించాలని, పనులు త్వరిత గతిన ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే వంట షెడ్డు కూడా తాత్కాలికంగా బయట ఏర్పాటు చేసుకొని వంట చేయాలని సిబ్బందికి సూచించారు. కాలేజీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, డాక్టర్ చైతన్య, వార్డెన్లు సుశీల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి మొక్కులు చెక్కించుకొన్న మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్.జే. సి కృష్ణ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలోని శివాలయం సెంటర్ 32 అడుగుల మట్టి గణనాథుని వద్ద మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ దంపతులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా జిల్లా ప్రజలపై చల్లగా ఉండాలనీ ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు సాయికిరణ్,గోపి త్రిలోక్ పృధ్వి, విజయ్,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛమైన గ్రామాలే లక్ష్యంగా పారిశుధ్య పనులు

**-డ్రైనేజీలు,వాటర్ ట్యాంకులను శుభ్రపరుస్తున్న సిబ్బంది**





జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -

మండలం లోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా నసాగుతున్నాయి. స్వచ్ఛమైన గ్రామాలే లక్ష్యంగా పంచాయితీ అధికారులు పారిశుధ్య సిబ్బందితో పనులను చేయిస్తున్నారు. గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలువలు,డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, ఇళ్లనుంచి సేకరించిన వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ ప్రాంతం వద్దకు తరలిస్తున్నారు. గ్రామ ప్రజలకు నీళ్లను సరఫరా చేసే వాటర్ ట్యాంకులను శుభ్రపరుస్తున్నారు. వీధుల్లోని మురికి కాలువల్లో,డ్రైనేజీల్లో బ్లీచింగ్, శానిటేషన్ పనులు పంచాయితీ కార్యదర్శులు పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. సాయంత్రం పలు గ్రామాల వీధుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాల జెండా ఆవిష్కరణ



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)**

సిపిఐ జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు జెండా ఆవిష్కరణను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూగులోత్ రామ్ చందర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధుల అమరవీరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11న తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్ష రానీయత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం రాష్ట్ర ప్రజలకు వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యవస్థను కూల్చి వేయడం జరిగిందన్నారు. జండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ నెల 21న హైదరాబాదులో జరిగే విలీన దినోత్సవ సభకు మండల గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు ఎజ్జు భాస్కర్, గూగులోత్ శ్రీను, అయిత శ్రీరాములు, తేజావత్ మధు, టి.లక్ష్మణ్, కే.సతీష్, రాములు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-**

అదనపు కట్నం వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యూడిషయల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా..కొత్తగూడెం పట్టణ పరిధి లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్ద తండాకు చెందిన భూక్య విజయ ను తన తల్లిదండ్రులు అదే గ్రామానికి చెందిన భూక్య బాలు కు ఇచ్చి వివాహం చేశారు. వివాహం సమయంలో రెండున్నర లక్షల నగదు, ఇంటి సామాన్లు, మోటార్ సైకిల్ కట్నం గా ఇచ్చినారు. వివాహం జరిగిన కొద్ది కాలానికి ఆ దంపతులకు ఇద్దరు పిల్లలు కలిగారు. 2012 అక్టోబర్ 31న తన భర్త భూక్యా బాలు తల్లిదండ్రులు తన బంధువులు ఒక లక్ష రూపాయలు అదనపు కట్నం తెమ్మని వేధించారంటూ, తన భర్త లకవత్ విజయ అనే ఆమెతో కొంతకాలం నుండి అక్రమ సంబంధం ఏర్పరచుకొని రెండవ వివాహం చేసుకుంటానని బెదిరించేవాడని అప్పటి కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రామ లక్ష్మణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులు విచారణ అనంతరము భూక్య బాలు పై నేరం రుజువు కాగా ఆరు నెలల జైలు శిక్ష, రూ 1000 లు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏన్.లావణ్య నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ ఎస్ కె ఘని( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పిసి పరసా రామకృష్ణ లు సహకరించారు.




## త్వరలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం..

**-పిఆర్టీయు టీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి**



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయవృత్తి విధానంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల హక్కులు సాదించుకోలేకపోతున్నామని త్వరలో సర్వీస్ రూల్స్ సాధిస్తామని పిఆర్టీయు టీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి అన్నారు. బుధవారం మండలంలోనీ పలు పాఠశాలలో పీఆర్టీయు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి, జిల్లా ఉపాధ్యక్షులు టీ. రవీందర్ మాట్లాడారు. త్వరలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని, మోడల్ స్కూల్ టీచర్స్ కు 010 పద్దు ద్వారా జీతాలు ఇప్పిస్తామని, కేజీబీవీ టీచర్స్ కు టైం స్కేల్ ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని యాజమాన్య ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని పేర్కొన్నారు. అలాగే పీజీ హెచ్ఎం ప్రమోషన్స్ ఇప్పిస్తామని, 2003 డిఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నర్సయ్య, మండల అధ్యక్షులు జి. మోతిలాల్, బి.రమేష్ బాబు, కె ప్రసాద్, రాజేష్ ఖన్నా పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీ.ఐ అశోక్ రెడ్డి



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) -**

మొండికుంటలోని తుమ్మలచెరువు రోడ్లోని కమ్యూనిటీ ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రులలో భాగంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వాపురం సిఐ అశోక్రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం సి.ఐ మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం మిన్నని ఆకలైన వారికి అన్నం పెట్టడం మానవత్వమని వినాయక విగ్రహం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చెరువు రోడ్డుని కమ్యూనిటీ సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న బేబిమూన్ పూర్వ విద్యార్థులు



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :ఖమ్మం నగరంలోని స్థానిక బేబిమూన్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 విద్యా సంవత్సరంలో పదోవ తరగతి చదివిన విద్యార్థులు తమ మానవత్వాన్ని విశాల హృదయాన్ని చాటుకున్నారు. స్వార్థం పెరిగి పోతున్న నేటి ఆధునిక సమాజంలో సొంత రక్తంలోనే పరాయి తనం కనిపిస్తున్న దుస్థితి. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారిపోతు న్నాయి. మానవత్వం మంటగలిసి మనిషి అన్న వాడే మాయమై పోతున్న తరుణంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము విద్యాభ్యాసం చేసిన బేబిమూన్ పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న విద్యా బోధన చేసినఉపాధ్యాయులు నేర్పించిన సంస్కారం మానవతా విలువలు మమ్మల్ని మానవతా వాదులుగా తీర్చిదిద్దాయని కొనియాడారు.ఈ సమాజంలో సామాజిక బాధ్యత కలిగి కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొని వారి కన్నీరు తుడవాలనే మానవతా దృక్పదం కలిగిన వారు చాలా అరుదుగా వుంటారు ఆ కోవలో బేబిమూన్ విద్యార్థులు ముందు వరుసలో ఉంటారు. అందుకు వారు చేసిన వితరణశీలత నిదర్శనంగా నిలిచింది. పరోపకారార్థం ఇదం శరీరం సొంతలాభం కొంత మానుకో పొరుగు వారికి తోడ్పడవోయి అన్న కవి మాటలను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన రెండు కేంద్ర బృందాలు...

**-దెబ్బతిన్న పంటలను, రోడ్లను, లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలన..**

**-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శన...**





కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులకు తీవ్ర నష్టం జరిగింది. ఈ విషయమై బుధవారం కేంద్రం నుండి 6 సభ్యులతో కూడిన రెండు బృందాల సభ్యులు (జాతీయ ప్రకృతి విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ పరిశీలన కేంద్ర హోం శాఖ) ఆధ్వర్యంలో కే. పి. సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్.కె.కుశ్వాహ,టి.నియల్ కాన్సాన్,శ్రీ శశివర్ధన్ రెడ్డి, మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో నష్టపోయిన పంటలను రోడ్లను ఇరిగేషన్ ప్రాజెక్టును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని పాలేరు జలాశయం అలుగు ప్రాంతంలో ఇసుక మేటలు పెట్టిన పంట పొలాలను ఒక బృందంలోని సభ్యులు,బృందం సభ్యులు పరిశీలించారు .మరో బృందం మండలంలోని పాలేరు పెద్ద కాలువకు పడిన గండ్లను చిన్న కాలువకు పడిన గండి, మల్లయ్య గూడెం -ఈశ్వర మాదారం, భగద్వీడు తండా, గ్రామల మధ్య వరదకు ధ్వంసమైన వంతెనను మరో బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన నష్టాన్ని రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ముందుగా మండలంలోని పాలేరు అలుగు ప్రాంతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరదలకు దెబ్బతిన్న పంటల ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్ర నుండి వచ్చిన బృందం సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఏ డి ఏ సరిత, ఏవో వాణి,, నీటి పారుదల శాఖ అధికారులు,ఇరిగేషన్ శాఖ అధికారులు, పంట నష్టం జరిగిన రైతులు పాల్గొన్నారు.

## రాకాసి తండా వరద బాధితులకు ఫ్యాన్లు సాయం చేసిన నిజామాబాద్ యువకులు



మ్మం,సూర్య (మేజర్ న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆకేరు నది వరదలలో ముంపుకు గురైన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా ప్రజలకు, అండగా నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం వన్నెల్ (కె) గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు సేకరించారు. సేకరించిన లక్ష రూపాయల నగదును ఈరోజు రాకాసి తండా లోని 77 కుటుంబాలకు అందజేసి ఆ డబ్బు మొత్తం తో వారికి 77 సీలింగ్ ఫ్యాన్లు కొని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విరాళాలు సేకరించి అందజేసిన వన్నెల్ (కె)గ్రామ యువకులను రాకాసి తండా గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వన్నెల్(కె)గ్రామ యువకులు అర్గుల శ్రీకాంత్, మచ్చేందర్, అనంతుల శ్రీను, డాక్టర్ సాయి, గజానంద్, జి. హనుమాన్లు,ఖమ్మం జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, స్థానిక నాయకులు ఉన్నం.రాజశేఖర్, జి.మోహన్, తదితరులు పాల్గొన్నారు

**పత్రికల్లో చూసి చలించి పోయాను**

ఇటీవల కురిసిన వరదల్లో రాకాసి తండా గ్రామ ప్రజలు పడిన ఇబ్బందులను పత్రికల్లో చూశాను. వారికి ఏదో ఒకటి చేయాలన్న సంకల్పంతో మా గ్రామంలోని కొంతమంది యువకులను సంప్రదించి, విరాళాలు సేకరించడం జరిగింది. ఈ విరాళాలు ఖమ్మం జిల్లాలో మిత్రుల ద్వారా రాకాసి తండా ప్రజలకు అందించడం జరిగింది. గతంలో కూడా మా గ్రామం నుంచి అనారోగ్యం పాలైన కొంతమందికి సహాయం చేశాము. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయి అంటే మానవత్వం ఉన్న మనిషిగా స్పందించటం నా కర్తవ్యం గా భావించి ఈ చిరు సహాయాన్ని అందించడం జరిగింది.

**-అర్గుల శ్రీకాంత్ వన్నెల్ (కె)గ్రామ యువకుడు., వరద బాధితులను ఆదుకోవటం హర్షణీయం**

నిజామాబాద్ జిల్లా వన్నెల్ (కె) గ్రామం తరపున వరద బాధితులకు సహాయం చేయాలని మిత్రుడు మచ్చేందర్ అడగగా,.. ఖమ్మం జిల్లాలో వరదల్లో తీవ్ర నష్టానికి గురైన రాకాసి తండాని ఎంచుకోవడం జరిగింది. వన్నెల్ (కె)గ్రామ యువకులు పెద్ద మనసుతో విరాళాలు సేకరించి, బాధితులకు అందించడం వారి గొప్ప మనసుకు నిదర్శనం.

తెలంగాణ రాష్ట్రంలోనే ఒక గ్రామంలోని యువకులు సుదూర ప్రాంతంలోని ఒక గ్రామానికి సాయం అందించడం అనేది చాలా హర్షించదగిన విషయం. ఈ సందర్భంగా వన్నెల్ (కె) గ్రామ యువకులని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

## ఆపదలో ఉన్న కళాకారులకు చేయూత

**- 25 వేల ఆర్థిక సాయం, 5 వేల నిత్యావసర సరుకులు పంపిణీ**

**-మానవత్వం చాటుకున్న అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ దంపతులు**




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఆపదలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్న సామెతకు నిలువుటద్దం ఈ కళాకారులకు చేయూత. కళాకారులుగా సుపరిచితులై, ఎన్టీఆర్ అభిమానిగా, కళాకారుడిగా మరణించిన ధరావత్ నరేష్, యాక్సిడెంట్ జరిగి బ్రెయిన్ సర్జరీ అయిన మరో రచయిత, కళాకారుడు రేలా నాగరాజు, మున్నేరు వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన గ్రానైట్ శిల్పి కళాకారుడు యన్నం ఉమేష్, వారి కుటుంబ సభ్యులకు ఆర్గాన్ యాడ్స్ అధినేత దండా లక్ష్మణరావు సహకారంతో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ ఆయన భార్య శైలజతో కలసి 25వేల రూపాయలు, 5 వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ మాట్లాడుతూ... కళాకారులుగా కలసి పనిచేసి వారు ఆపదలో ఉన్నప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసిగా ఈ నేల మీద తిరిగాను, ఇక్కడి గాలి నీరు సేవించాను. నాకు ప్రాణం పోసిన ఈ ప్రాంతం వాసులు ఆపదలో ఉంటే ఎలా మర్చిపోగలనని అన్నారు. మిమిక్రీ కళాకారుడుగా పేదరికం నుండి అనేక కష్ట నష్టాలు చవిచూసి అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, ఇతర దేశాలలో మిమిక్రీ కళాకారుడుగా మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. అమెరికాలోని 'సతీష్ దబ్బా' ద్వారా సహాయం అందించేందుకు వచ్చానన్నారు. మున్నేరు వరద బీభత్సానికి అనేకమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నేరు ఖమ్మం మీద పగ పట్టిందా అని చమత్కరించారు.

**మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో నిత్యావసర సరుకుల పంపిణీ**

మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలోని 33మంది మానసిక వికలాంగులకు 5 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను మిమిక్రీ రమేష్, ఆయన భార్య శైలజ, దండా లక్ష్మణ్ రావు లు కలసి పంపిణీ చేశారు.

## మండలంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాలు



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్: మండలంలోని ఆయా గ్రామాలలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఏనుకూరులో దాసుల కాలనీ రామాలయంలో నవరాత్రులు భాగంగా ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద ఎస్ ఐ బాదావత్ రవి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక బొడ్రాయి సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాని కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని టీఎల్ పేట గ్రామంలో గల రామాలయం నందు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించి ఐదో రోజు కావడంతో గణేష్ విగ్రహాన్ని గ్రామంలోని అన్ని వీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మేడ ధర్మారావు, ఇల్లూరి ఆదినారాయణ, ఆళ్ల సుబ్బారావు, కట్ట నాగేశ్వరరావు, యండ్రాతి లక్ష్మీ నరసయ్య, బూదూరి శేషయ్య, శంకర్, నరేష్, పల్లం వెంకటేశ్వర్లు, అభిమల్ల నాగేశ్వరరావు, బేతుమల్ల నరసింహారావు, ఆది నరసింహారావు, మాదినేని నరసింహారావు, పొట్ట నరేష్, కొమ్మినేని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఐసీడీఎస్ సీడీపీవో సరస్వతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుమలాయపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ సర్వసతి పేర్కొన్నారు.పోషణ మాసోత్సవాలలో భాగంగా మండలం లోని చెరువుమాధారం సెక్టార్ లో రైతు వేదిక కేంద్రంలో బుధవారం సామూహిక అన్నప్రసాన,అక్షరాభ్యాసం, శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. .పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోషక లోపం వలన కలిగే అనర్థాలను గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటు న్నటు తెలిపారు.పోపణ మాసోత్సవంలో కార్యక్రమాలు పండగల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు. బి.పార్వతి, అంగన్వాడీ టీచర్స్.బి. కోటేశ్వరి,లక్ష్మి,పద్మ సామ్రాజ్యం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్‌కు ఘన సన్మానం



**నేలకొండవల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల నూతన తహశీల్దార్ జె.మాణి క్లావు ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు,స్తానిక తహసిల్దార్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించారు. శాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండలం లోని ఉన్న పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ను కలిసిన వారిలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు. కాంగ్రెస్ సేవాదల్ పాలేరు నియోజకవర కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల అంజని, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, దోసపాటి శేఖర్,ఉన్నం వెంకటేశ్వర్లు, యువజన నాయకులు ఎడవెల్లి నాగరాజు,గట్టిగుల్ల విజయ్,సాయి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం ప్రారంభించిన ఎంపీడీఓ



**కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్11):**

ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్ధం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు పేరువంచ గ్రామ పంచాయితీ లో విరాళాలు సేకర్ణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్ ప్రారంభించారు. వరద బాధితులకు సహాయం అందించాలని సమాజిక దృక్పథం తో ప్రతి గ్రామం నుండి ప్రజలు విరాళాలు ఇవ్వడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలి కోరారు.ఈ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి, కీసర రవీందర్ రెడ్డి,యువ నాయకులు కూడా పరిమి భరత్,ఈ.జి.యస్ రామిరెడ్డి,షేక్ సైదులు, చారి పంచాయతీ సిబ్బంది తరితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కారేపల్లి కళాశాలలో హెచ్ఐవీపై అవగాహన

## -విద్యార్థులకు మానసిక ప్రశాంత అవసరం - ప్రిన్సిపాల్...




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబరు11)ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైఆర్జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, వైఆర్జీకే లింక్ వర్కర్ స్కీమ్ డీఆర్పీ శివయ్య లు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమన్నారు. మనస్సు ప్రశాంతత ఉన్న సమయంలో చదువుపై పట్టు సాధించగల్గుతారన్నారు. సమాజంను పట్టి పీడిస్తున్న రుగ్మతలలో హెచ్ఐవీ ప్రాణాంతమైనదన్నారు. చెడు, దుర అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండి తల్లిదండ్రుల అశలను నెరవేర్చాలని కోరారు. హెచ్ఐవీ పై ప్రజలలో చ్కెతన్యం చేయటానికి విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. హెచ్ఐవీ సోకిన వారి పట్ల ఈసడిరపు ద్రోరణి వద్దన్నారు. హెచ్ఐవీ సోకిన వారు తమ శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెంచుకోవటం ద్వారా జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చన్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం పింఛన్‌తో పాటు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. చెడు వ్యసనాల జోలికి వెళ్ళి బంగారు బ్రతుకును నశనం చేసుకోవద్దన్నారు. ఈసందర్బంగా కళాకారుడు మధర్‌థెరిస్సా అవార్డు గ్రహిత ఆదెర్ల శంకర్‌రావు . సన్మానించారు. పోలేరి రాము కళాబఅందం ఆటపాటలతో అలరించింది. ఈకార్యక్రమంలో వైఆర్జెకె లింక్ వర్కర్ ఆదెర్ల శంకరరావ్న కళాకారులు లలిత, జి.గురవయ్య, రాములు, కొచ్చర్ల గురవయ్య, కళాశాల అధ్యాపకకులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద బాధిత ప్రాంత విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పీజు మినహాయింపు ఇవ్వాలి




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపు ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన విద్యార్థులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని,ఆయా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో వారికి పీజు మినహాయింపు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ విపత్తు సంభవించిందని, కొన్ని వేల కుటుంబాలు సర్వం కోల్పోయి వీధిన పడ్డాయని వారందరినీ మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల తమ పాఠ్య పుస్తకాలతో పాటు, సర్టిఫికెట్స్ సైతం వరదల్లో కొట్టుకుపోయాయని తక్షణం ప్రభుత్వం స్పందించి వరద బాధిత విద్యార్థులకు తగు న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రైవేట్, కార్పొరేట్, విద్యాసంస్థలు తమ వంతు సహాయంగా విద్యార్థులకు ఫీజుల్లో మినహాయింపు ఇవ్వాలని ఆయన అన్నారు. వరదల్లో సర్వం కోల్పోయి ఆ విద్యార్థి కుటుంబాలు పూట గడవని స్థితిలో ఉన్నాయని, ఫీజులు చెల్లించే పరిస్థితి అసలే లేదని, ఈ పరిస్థితిని గమనించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తక్షణమే మున్నేరు వరద బాధిత ప్రాంత విద్యార్థులకు వివిధ రకాల ఫీజులు మినహాయింపు ఇవ్వటంతో పాటు వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన అన్నారు. అదేవిధంగా వరదల్లో వివిధ రకాల సర్టిఫికెట్లు కోల్పోయిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక క్యాంపని ఏర్పాటు చేసి వారికి సత్వరమే సర్టిఫికెట్లు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, ఇంటిగ్రేటెడ్ గురుకులాలు వరద ముంపు గురవయ్యా అని, వీటిలో పారిశుధ్య చర్యలు చేపట్టడంతో పాటు వారికి తక్షణమే కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరద ముంపు ప్రాంతం ప్రజలతోపాటు, విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ తమ వంతు సహకారం అందిస్తోందని, వారికి ఎల్లవేళలా ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటామని రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్ వంశీ జిల్లా నాయకులు గోపి రాకేష్ ప్రతాప్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

## -ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించాలి

## -పాలేరు డివిజన్ ఐఎఫ్టియు నాయకులు.పి. రామదాస్




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని హెల్త్ కమిటీ కేర్ సెంటర్ లో పనిచేస్తున్నా స్వీపర్, పేషెంట్ కేర్,సెక్యూరిటీ గార్డులకు 4 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేయడం జరిగింది. ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రభుత్వ రంగాల్లో పనిచేసేటువంటి కార్మికులందరికీ సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మెడికల్ ఆఫీసర్ కొమ్ము రాజేష్ కి అందజేయడం జరిగింది. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి ఐ ఎఫ్ టి పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ... చాలీసాలని వేతనాలతో జీవిస్తున్నటువంటి కార్మికులకు 4 నెలలుగా వేతనాలురాక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల కుటుంబాల సమస్యను తీర్చాలని కోరారు. ప్రతిరోజు జ్వరాలతో,రకాల జబ్బులతో వస్తున్నటువంటి రోగాలకు సేవలు అందిస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకపోగా పని భారం పెరగడంతో కార్మికులు కూడా అనారోగ్యం పాలవుతున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్, యూనియన్ నాయకులు, హిరాలాల్,సైదా వాలి, పగిడికత్తుల శ్రీలత,సుజాత,అనిత,రంగమ్మ,వీరాకుమారి, కమలమ్మ,యశోద, జి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా సిపిఎం పార్టీ

## -గ్రామ శాఖ మహాసభలు ప్రారంభం






ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
పేద ప్రజలకు సిపిఎం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పేర్కొన్నారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని నరసింహ పురం గ్రామ శాఖ మహాసభ తొలిరోజు బుధవారం ప్రారంభించారు.మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు కోలా రాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన పార్టీ మహాసభలు గామాసు జోగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ వరద ముంపుకు మునిగి పోయిన పంట పొలాలకు ప్రభుత్వం పంట నష్టం అందించాలని,షరతులు లేకుండా రైతు రుణమాఫీని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. వరదలకు ఇల్లు నీట మునిగి సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని, పడిపోయిన ఇళ్లకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ నిరంతరం ప్రజలకు అండగా పోరాటాలు చేస్తుందని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరిచే వరకు సిపిఎం పార్టీ పోరాటాలకు పార్టీ కార్యకర్తలు సంసిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.అనంతరం జరిగిన గ్రామ శాఖ మహాసభలలో గ్రామ శాఖ కార్యదర్శి గా చిత్తారు కిషోర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ వెంకట రామయ్య, కోలా నాగేశ్వరరావు, కోలా రాజు, కోట మధురాజు,కోలా వీర వెంకయ్య, వేణు, ఎడ్ల సంగయ్య, కృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రికార్డు ఆఫ్ రైట్స్ చట్టం 2024 ముసాయిదా పై సమగ్ర చర్చ జరపాలి

## -రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలి

## -తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

వైరా.సూర్యమేజర్ న్యూస్::
రాష్ట్ర ప్రభుత్వం ధోరణిని భూమాత గా మారుస్తూ 20 సెక్షన్ లతో చట్టాన్ని రూపొందించుటకు ముసాయిదా విడుదల చేసిన నేపథ్యంలో బుధవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రికార్డు ఆఫ్ రైట్స్ చట్టం ముసాయిదా పై చర్చ కార్యక్రమం మల్లెంపాటి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ముసాయిదా బిల్లు పైన చర్చ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ముసాయిదా కు పలు సవరణలు అవసరం ఉందని అన్నారు, అలాగే వర్తమాన పరిస్థితులు తోపాటు భవిష్యత్తు దృష్టి లో ఉంచుకొని భూ రికార్డుల చట్టం రూపకల్పన చేయాలని కోరారు.పాసుపుస్తకాల చట్టం 1971లోని సెక్షన్ 26 ను ధరణి చట్టం లో రద్దు చేశారు దీని మూలంగా సాగు దారులు, అనుభవం దారులు కాలం లేకపోవడం తో దశాబ్దాల తరబడి సాగులో ఉన్న వారు హక్కులు కోల్పోయారు , ధరణి పోర్టల్ లో కేసిఆర్ ప్రభుత్వం పార్ట్ బి జాబితాలో 18 లక్షల ఎకరాల సాగు భూమి ఉంచి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయలేదని ధరణి వైఫల్యం ఇక్కడే ఉందని అందుకే తెలంగాణ రికార్డు ఆఫ్ రైట్స్ చట్టం 2024 1971 పాస్ పుస్తకాల చట్టం లో సెక్షన్ 26 పునరుద్ధరణ చేయాలి.లిముసాయిదా చట్టంలోని సెక్షన్ రెండు లో 19 రకాల భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వటానికి అంగీకరించిందని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం ఇందులో పోడు భూములు చేర్చాలి ఆర్ ఓ ఆర్ జాబితా గ్రామాల వారీగా తయారు చేయాలి.క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బంది ని నియమించాలిహైకోర్టు తీర్పు ప్రకారం సాదా బైనామాలు 12 10 2020 కు ముందు వచ్చిన2,76,693 దరఖాస్తులను ఆమోదించాలి ఇప్పటికే ఫారం 10లో దరఖాస్తు చేసుకున్నారు అర్హులందరికీ సాదా బైనామాలకు ఉచిత రిజిస్ట్రీ చేసి పట్టా పాస్ పుస్తకం ఇవ్వాలి వన్ టైం సెటిల్మెంట్ గా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.2011



భూ అధికృత రైతుల చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి ఈ చట్టం వల్ల కౌలు రైతులకు రుణ గుర్తింపు కార్డులు,పంట రుణాలు,పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి తహశీల్దార్, ఆర్డీవో కు వ్యతిరేకంగా ఎవరైనా అప్పీల్ చేయదలచుకున్నచో మొదట కలెక్టర్ తదుపరి సిసిఎల్ఏకి మాత్రమే చేయాలి అనే ముసాయిదా ప్రతిపాదన సరికాదని జిల్లా కలెక్టర్ అనేక విధులు నిర్వహించాల్సి ఉంటుంది సకాలంలో అప్పీల్ స్వీకరించి, పరిష్కారించడానికి అలస్యం అవుతుంది అందుకు ప్రతి జిల్లా కేంద్రంలో నోడల్ ఆఫీసర్ ను పెట్టి రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలి.అప్పీల్ చేసిన నెల రోజుల్లో సమస్య పరిష్కారించబడాలన్న నిబంధన ఉండాలి జిల్లాలో అనేక గ్రామాల్లో 70-80 సంవత్సరాల క్రితం నుంచి సాగు లో ఉన్న రైతులకు పాస్ పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుత పోజిషన్ ఆధారంగా పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం చేయాలి స్లాట్ బుకింగ్ ద్వారా ప్రభుత్వం ఖజానా కు డబ్బులు చెల్లించి పాస్ పుస్తకాలు పొందలేక పోయిన వారికి డబ్బులు తిరిగి చెల్లించాలని కోరారు సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు ,హరి వెంకటేశ్వరరావు, పారుపల్లి శ్రీనాథ్ సంక్రాంతి పురుషోత్తం, ఎస్ డి పాషా,కురుగుంట్ల శ్రీనివాసరావు మల్లెంపాటి ప్రసాద్ పాసంగులపాటి చలపతిరావు యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి దేవునికృప ఉండాలి..కోసూరి

## -రాజ్యాతండలో మహా అన్నదాన కార్యక్రమం



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)
గణపతి నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని మండలంలోని రాజ్యాతండా గ్రామంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా వైరా నియోజక వర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి. శ్రీనివాసరావు,దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్.గాలిబ్ పాషా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగవంతుని సన్నిధిలో అంతా సమానమేనని గ్రామ ప్రజలందరూ శుభ:శాంతులతో జీవించాలని, పంటలు బాగా పండాలని, విగ్నేశ్వరుడి కృప అందరిపై ఉండాలని ప్రత్యేక పూజల్లోపాల్గొని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడ్.సురేష్,అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ మూడ్.సిద్ధు స్వామి,కోసూరి. నాగసైదులు,వసంత తేజావత్ రామూర్తి, బాణోత్.గోపి,దారగాని.శ్రీను,సతీష్,సాయి, వెంకటేశ్వర్లు, రాములు, మూర్తి,లాలూ పాల్గొన్నారు.

# యాకుబ్ ఆలీకి నివాలి అర్పించిన నున్నా..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)
మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు షేక్. యాకుబ్ ఆలీ (70) బుధవారం తెల్ల వారు జా మున మృతి చెందాదు. విషయం తెలుసుకున్న ఆపార్టీ జిల్లా కార్యదర్శి నున్నా. నాగే శ్వరావు గ్రామానికి చేరుకొని యాకుబ్ ఆలీ భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మృతునికి భార్య,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డారని,గ్రామాభివృద్ధి లో కీలకపాత్ర పోషించారన్నారు.నివాళులు అర్పించైనా వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండి.రమేష్, బొంతు. రాంబాబు,భూక్యా.వీరభద్రం నాయక్, తాళ్లపల్లి.కృష్ణ,యూటీఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్.రంజాన్,మండల కార్యదర్శి కుటుంబరావు, చలపతి,దొడ్డపునేని.కృష్ణార్జున్ రావు, దారగాని.రాములు,రజక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు. వెంకటేశ్వర్లు, నారాయణ,రామారావు పాల్గొన్నారు.

# సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ ఎంఎల్ ( మాస్ లైన్ )నాయకులు



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
కామేపల్లి మండలం సాతానుగూడెం (ఒడ్డుగూడెం) గ్రామానికి చెందిన బోరిగోర్ల సురేష్ ఈ మధ్యకాలంలో మరణించారు వారి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ జిల్లా నాయకులు ఝాన్సీ మంగతాయి పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ నాయకులు రవీందర్ లక్ష్మి, సురేష్ కుటుంబ సభ్యులు.లి

# లక్ష్మణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల పరిధిలోని భాషితనగర్ గ్రామపంచాయతీకి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు అనారోగ్యంతో మృతిచెందగా దహన సంస్కారాల కొరకు కామేపల్లి మండల పంచాయతీ అధికారి పి. ప్రభాకర్ రెడ్డి ద్వారా వారి కుటుంబానికి పదివేల రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎల్ సురేష్, పంచాయతీ వర్కర్లు ఏం మల్లికార్జునరావు, రామకృష్ణ, వీరన్న, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# నామకు దక్షిణ మధ్య రైల్వే అభినందనలు

**-జెడ్ఆర్ యుసిసి సభ్యునిగా నామ విశేషమైన కృషి**
**-రైల్వే అధికారులు సమస్యల పరిష్కారం కొరకు నామ సేవలు అనిర్వచనీయం**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
17వ లోక్ సభ సమయంలో జెడ్ఆర్ యుసిసి సభ్యునిగా, నాడు ఖమ్మం లోక్ సభ సభ్యునిగా నామ నాగేశ్వర రావు రైల్వే సమస్యలు పరిష్కారం కొరకు చేసిన విశేషమైన కృషిని కొనియాడుతూ దక్షిణ మధ్య రైల్వే, జనరల్ మేనేజర్ కార్యాలయం, సికింద్రాబాద్ నుండి సంబంధిత శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్, జెడ్ఆర్ యుసిసి ఎక్స్-అఫీషియో సెక్రటరీ నుండి రాసిన లేఖ బుధవారం ఖమ్మం, మాజీ ఎంపీ నామ కార్యాలయానికి అందింది. రైల్వే బోర్డు సూచనల ప్రకారం, ప్రస్తుత జెడ్ఆర్ యుసిసి పదవీ కాలం 30.09.2024 నుండి రద్దు చేయబడిందని తెలియజేయటంతో పాటు దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (జెడ్ ఆర్ యు సి సి) సభ్యునిగా నామ ఇచ్చిన అమూల్యమైన సహకారం, మద్దతుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. నామ అనుభవాలు సూచనల వల్ల దక్షిణ మధ్య రైల్వే సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. నామ అంకితభావానికి, సహకారానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మళ్లీ కలుసుకునే అవకాశం ఆశిస్తున్నాము అని నామ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

**-జెడ్ ఆర్ యు సి సి సభ్యునిగా నామ సేవలు అనిర్వచనీయం**

రాష్ట్ర విభజన హామీలలో భాగంగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కొరకు పార్లమెంట్ లోన బయట మాట్లాడటంతో పాటు జెడ్ఆర్ యుసిసి సమావేశాల్లో కూడా నామ పట్టుబట్టారు. తాను వందకు పైగా లేఖలు రాయడం తో పాటుగా ఎంతో శ్రమించి సాధించిన భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్ కు సంబంధించి కొత్తగూడెం నుండి సత్తుపల్లి పూర్తి అయ్యింది, అలాగే సత్తుపల్లి నుండి కొవ్వూరు వరకు రైల్వే లైన్ కు నిధులు మంజూరు చేసి పూర్తి చేయలని, భద్రాద్రి కొత్తగూడెం పాండురంగాపురం నుండి సారపాక రైల్వే లైన్ తో పాటు రాష్ట్రం లో పలు పెండింగ్ రైల్వే లైన్ల సాధన కొరకు నామ పోరాడినారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం లో ప్రధానంగా రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, అప్‌గ్రేడేషన్ కు అభివృద్ధిలో భాగంగా ఖమ్మం రైల్వే స్టేషన్లలో సీసీ టీవీలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, నూతన ప్లాట్‌ఫారమ్‌లు ఏర్పాటు, రక్షిత మంచి నీటి వాటర్ ప్లాంట్లు, మంచి వెయిటింగ్ హాల్స్, టాయిలెట్లు, ఫుడ్ వెండింగ్ స్టాల్స్, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు రైల్వే స్టేషన్లలో కల్పించాలన్నారు. డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పునఃపరిశీలన చేయించి రైల్వే లైన్ మార్పు విషయంలో నామ పట్టుబట్టి ప్రజల అభిమతమే తన అభిమతమని, వారికి నష్టం కలిగే దేనిని సహించనని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలైన్మెంట్ మార్చాల్సిందేనని నామ నాడు పట్టుబట్టారు. అప్పటికే జాతీయ రహదారులు, నాగార్జున సాగర్, ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఉన్న కాస్త భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేరని రైతుల పక్షాన నామ గళం వినిపించారు. దేశ వ్యాప్తంగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు సంబంధించి నిలుపుదల చేసిన రైల్వే పాసులను సత్వరమే పునరుద్ధరించి, తగిన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సాక్షిగా కోరారు. నాడు రైల్వే సమస్యల పైన నాడు పార్లమెంట్ లో మాట్లాడడంతో పాటు, రైల్వే మంత్రులను, రైల్వే బోర్డు చైర్మన్ ను కలిసి, మాట్లాడి, లేఖలు అందించిన ఫలితంగా పెద్ద ఎత్తున ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, ఆర్వోబీ, ఆర్.యు.బి, అండర్ పాస్ ల నిర్మాణం జరిగింది. అందులో భాగంగానే ముత్యాలగూడెం, దెందుకూరు, మీనవోలు అండర్ పాస్ , కొత్తగూడెం రోడ్ ఓవర్ బ్రిడ్జి, డోర్నకల్ పాపటపల్లి రోడ్ అండర్ పాస్, మధిర- మోటమర్రి, మధిర-తొండలగోపవరం రోడ్ అండర్ పాస్ ల మంజూరు అయినవి. జిల్లాలో అమృత్ భారత్ పథకం ఒకొక్క రైల్వే స్టేషన్ కు రూ. 25.5 కోట్లు చొప్పున ఖమ్మం, మధిర, కొత్తగూడెం మూడు రైల్వే స్టేషన్స్ అభివృద్ధికి రూ. 76.5 కోట్లు మంజూరుకు కృషి చేశారు. ఎర్రుపాలెం , మోటమర్రి, బోనకల్, చింతకాని, కారేపల్లి, చీమలపాడు, గాంధీనగర్ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసి, కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు చొరవచూపారు. మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లోని రైల్వే స్టేషన్ల నందు పలు రైళ్ల హాల్టింగ్ కోసం కృషి చేసినారు. బొగ్గు రవాణాకే పరిమితమైన సత్తుపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునిక సౌకర్యాలతో బహుళార్ధ సాధకంగా తీర్చిదిద్దటంతో పాటు ప్రజల రవాణా అవసరాలు దృష్టిలో ఉంచుకొని సింగరేణి రైల్వే లైన్ కు సంబంధించి చంద్రుగొండ, సత్తుపల్లి కొత్త రైల్వే స్టేషన్ల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలన్నారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని పలు మార్లు ప్రస్తావించటం తో పాటు అనేక రైల్వే సమస్యల పైన నాడు జెడ్ఆర్ యుసిసి సమావేశాల్లో నామ తన గళం వినిపించారు.

# మణుగూరు సింగరేణిలో ఈ.పీ ఫిట్టర్ ల శ్రమదోపిడి సరికాదు

## - టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి



**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)-**
సింగరేణి బొగ్గు గనులలో మిషనరీలపై చేంజ్ ఆఫ్ జాబ్ ట్రైనింగ్ ఇప్పించి యాక్టింగ్ భత్యం చెల్లించాలని ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్‌ను ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి కోరారు. బుధవారం మణుగూరు ఓ.సిలో పనిచేస్తున్న ఈ.పి ఫిట్టర్‌ల శ్రమను దోపిడికి గురి చేయడం సరికాదన్నారు. ఏరియా ఇంజనీర్ అర్.శ్రీనివాస్ ను అయన స్వయంగా కలసి వివరాలు తెలిపారు. ఏ-గ్రేడ్, బి-గ్రేడ్ కార్మికులు చేసే మిషనరీ పనులను సి-గ్రేడ్‌కు చెందిన ఈపి ఫిట్టర్‌లు చేస్తున్నారని చేస్తున్న పనులకు అనుగుణంగా యాక్టింగ్ భత్యం చెల్లించే బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉన్నప్పటికీ యాక్టింగ్ భత్యం ఇవ్వకుండా పనులు చేపించి శ్రమదోపిడి చేస్తున్నారని తెలియచేశారు. శావల్స్, డోజర్స్, 60 టన్ డంపర్లు, టైర్ హ్యాండ్లర్, ఎస్కార్ట్స్,తదితర మిషనరీలపై సి-గ్రేడ్ వారితో పనులు చెపించాలంటే సంబంధిత అధికారులు వారికీ తప్పనిసరిగా చేంజ్ ఆఫ్ జాబ్ ట్రైనింగ్ ఇప్పించాలని కోరారు. ట్రైనింగ్ లేకుండా పనులు చేపట్టడం వల్ల ఏదైన దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగితే కార్మికుడితో పాటు సంస్థ ప్రయోజనాలు అబాసుపాలు అయ్యే అవకాశాలున్నాయని అధికార యం త్రాంగం గుర్తించి చేంజ్ ఆఫ్ జాబ్ ట్రైనింగ్ ఇప్పించి పనులకు తగిన యాక్టింగ్ భత్యం చెల్లించే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరా రు. గని అధికారులతో మాట్లాడి సాధ్య అసాధ్యాలను పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఏరియా ఇంజనీర్ తెలిపారన్నారు. ఈ కార్యక్ర మంలో బంగారి పవన్‌కుమార్, మస్తాన్, వినయ్‌కుమార్, బత్తుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో శ్రీమంతాలు



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఆయా సెంటర్ల నిర్వహకులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీడీపీఓ ప్రమీల పాల్గొని గర్భిణీ, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. బాలికలకు అనిమియా వ్యాధి గురించి అవగాహనా కల్పించారు. ఆకు కూరలు, పండ్లు, క్యారెట్, బీట్రూట్ వంటి ఆహార పదార్ధాలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషకార ఎక్సిబిషన్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఏసీడీపీఓ రేవతి సూపర్వైజర్ , ధన లక్ష్మి, సక్కుబాయ్, సావిత్రి, అంగన్వాడీ టీచర్స్ అరుణ, నాగమణి, సాహితి, రావమ్మా, దీప్తి, గర్భిణీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు హాజరైన మండల బిఆర్ఎస్ నాయకులు



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) -**
మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన బలగాని జగన్నాథం ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కెవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన వారి దశదినకర్మలకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, ఈదరా సత్యనారాయణ, మేడవరపు సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాడవాడలా....గణేష్ నవరాత్రోత్సములు

**- 5వ రోజు గణేష్ మండపాల వద్ద పెద్దఎత్తున మహిళలు పూజలు**
**- అనేక మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమాలు**
**- 25వ వార్డులో శ్రీస్వామివారికి 33 రకాల ప్రసాదముల నివేదన**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)**
పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 5వ రోజు మండప నిర్వాహకులు నిర్దేశించుకున్న విధంగా అనేక మండపాల వద్ద భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో మహిళ భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా ప్రత్యేకంగా కుంకుమపూజలు నిర్వహించడంతో పాటు పలువురు తమ చిన్నారులకు గణేష్ మండపాల వద్ద పూజలు నిర్వహించే విధానాన్ని తెలియచేసే విధంగా మండపాల్లోని పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా పట్టణంలోని 25వ వార్డులో భక్తులు ఏర్పాటు చేసిన మండపంలో బుధవారం 33 రకాల ప్రసాదములను స్వామివారికి నివేదించారు. అనంతరం ఆ ప్రసాదములను మండపం వద్దకు వచ్చిన భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కనకం మానస్, లవన్, హిమాన్, విశ్వనాథ్, శివమణికంఠ, మండపనిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో వరద ముంపుకి గురైన వివిధ పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు...

## –రైతులకు సలహాలు సూచనలు.....











**కుసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్, సహ పరిశోధన సంచాలకులు, డా. ఆర్. ఉమా రెడ్డి మరియు కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్ మరియు శాస్త్రవేత్తలు డా. వి. చైతన్య, పి.స్.ఎమ్ ఫణి డి. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి వాణి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కె.రవీందర్, ఇతర వ్యవసాయ విస్తరణ అధికారులు కూసుమంచి మండలం లోని అధిక వర్షాలకు, ముంపుకి గురైన వరి, పత్తి మరియు మిరప పంటలను సందర్శించారు. ఈ నేపథ్యంలో కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, కేశపురం, నాన్ తండా, నరసింహులగూడెం, పాలేరు,ఈశ్వర మాధవరం, రాజుపేట మరియు రాజుపేట బజారు గ్రామంలోని ముంపుకి గురైన వరి, పత్తి మరియు మిరప పంటలను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ నేపథ్యంలో డా.ఆర్.ఉమారెడ్డి మాట్లాడుతూ రైతులు అప్రమత్తంగా ఉండి వీలైనంత త్వరగా ముంపుకి గురైన పంటలను అధిక తేమను, నిలిచిన నీటిని త్వరగా కాలువల ద్వారా బయటకు పంపి సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టవలసిందిగా రైతులను కోరడం జరిగింది. వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ క్రింది విధంగా వివరించడం జరిగింది. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని తీసివేయాలి. వర్షాలు కురిసే సమయంలో పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. వర్షాలు ఆగిన తర్వాత పిచికారి చేసుకోవాలి.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నప్పుడు రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు, చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండాలి.రుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నప్పుడు రైతులు చెట్ల కింద నిలబడరాదు. పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కింద ఉంచరాదు.

### వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు యాజమాన్య పద్ధతులు

1.వరి:ప్రస్తుతం అధిక వర్షాలకు ఎక్కువగా ఉన్న నీటిని బయటకు పంపించాలి. లిప్రస్తుత వాతావరణం లో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించినట్లయితే నివారణకు గాను, ట్రైసైక్లోజోల్ంమా%శీ%కోజెబ్ 2.5 గ్రా లేదా ఐసో ప్రో తయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.గత వారం 10 రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది.ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి రాగి ధాతు శిలీంధ్రనాశిని అనగా కాపర్ హైడ్రాక్సైడ్ 2.0గ్రా. ం (స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి దుబ్బు చేసే దశలో ఉన్న వరి పైర్లలో పిచికారి చేయాలి. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15–20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలి.

లిఅలాగే కొన్ని ప్రాంతాల్లో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది.విస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ వలన అధికంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20–25 కిలోలు మించి వేయరాదు. ముఖ్యంగా అంకురం నుండి చిరుపొట్ట దశలో దోమ ఉధృతిని దోహదపడే క్లోరోపైరిఫాస్, ప్రొఫెనోఫాస్ మరియు సింథటిక్ పైరిత్రాయిడ్ మరియు బయో మందులను ఆకుముడత పురుగు నివారణకు పిచికారి చేసినట్లైతే సుడిదోమ ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. వాటి బదులుగా ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్యూబెండమైడ్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ వంటి మందులను వాడాలి. దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20–25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.48 మి.లీ. లేదా ఎథిప్రోల్ ం ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుంది.2. పత్తి:పత్తి చేలల్లో వర్షపు నీరు నిలవకుండా నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. అధిక వర్షాలకు పోషకాలు అడుగు పొరల్లోకి వెళ్తాయి కాబట్టి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 20–25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువను మొక్కల మొదళ్ళలో 7–10 సెం.మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పాలి. తద్వారా మొక్కలు సాధారణ స్థాయికి వస్తాయి.అధిక వర్షాలకు పసుపు రంగుకు మారిన పత్తి మొక్కలను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మరియు ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13–0–45 5–10 గ్రా. మొక్క వయసు బట్టి లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.అధిక వర్షాల వలన, పత్తి మొక్కలకు నేల ద్వారా వ్యాప్తి చెందే వేరుకుళ్ళు లాంటి తెగుళ్ళను నివారించుటకు 3గ్రా. కాపర్–అక్సీ–క్లోరైడ్ లేదా కార్బన్డాజిం 1 గ్రా లేదా 2 గ్రా. కార్బెండజిమ్ ం మ్యాంకోజెబ్ శిలీంధ్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.నేల ఆరగానే వీలైనంత త్వరగా, అంతర కృషి చేయడం ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు త్వరగా కోలుకుంటాయి.పత్తిలో రసం పీల్చే పురుగులు గమనించినట్లయితే అవసరాన్ని బట్టి మోనోక్రోటోఫాస్ 1.6 మి. లి లేదా ఫిప్రోనెల్ 2మి.లి లేదా ఇమిడక్లో ప్రిడ్ 0.25 మి .లి లేదా ఏసిఫేట్ 1.5 గ్రా, లీటర్ నేటికీ కలిపి పిచికారి చేయాలి. ప్రస్తుతం పూత దశలో ఉన్న పత్తిలో గులాబి రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు పెట్టి, తొలి దశలో 1500 పి పి యం, 5 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.లిపత్తిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాం 1 గ్రా ప్లాంటోమైసిన్ లేదా పోషమేసిన్ లేదా స్ట్రేప్టోసైక్లిన్, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.3. మిరప:అధిక వర్షాలకు నారుమడిలో, నారుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, నారమడిలో నీరు నిలవకుండా చూసుకోవాలి. నారు కుళ్ళు తెగులు నివారణకు, కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా లేదా రిడోమిల్ %ఎం% 2.5 గ్రా, లీటర్ నీటికి కలిపి భూమి అంతా తడిచేలా పిచికారి చేయాలి. నాటు వేసిన పొలంలో, నీరు నిలవకుండా చూసుకొని, అధిక నీరును కాలువల ద్వారా బయటకు పంపాలి. లిఅధిక వర్షలకు నాటిన పొలంలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, నివారణకు గాను కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా లేదా కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రా లేదా కార్బెండేజిం 1 గ్రా, లీటర్ నీటికి కలిపి, మొక్క మొదలు భూమి తడిచేలా పిచికారి చేయాలి. లిఅధిక వర్షాలకు బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, నివారణకు గాను కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాం స్టెప్టోసైక్లిన్ 1గ్రా, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. లిఅధిక వర్షాలకు, పోషకాలు పోయి,మొక్కలు పసుపు రంగులోకి మారినట్లు గమనించినట్లయితే, మొక్క వయసు బట్టి 13–0–45 లేదా 19–19–19, 5–10 గ్రా, లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని రామచంద్రపురం,సుర్ధపల్లి గ్రామాల్లో వరద బాధితులకు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిత్యవసర సరుకులు పంపించడం జరిగింది. మంత్రి పంపించిన నిత్యవసర సరుకులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వరద బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్,మాజీ ఎంపీపీ వజ్జా రమ్య,జిల్లా,మండల నాయకులు బొడ్డు బొందయ్య,గుడివెల్లి బ్రహ్మం,కుక్కల హనుమంతరావు, రాయపూడి.నవీన్,బచ్చకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,బోయిన వేణు,కడియాల శ్రీనివాస్ రావు,వజ్జా శ్రీనివాసరావు,సురేపల్లి రామారావు,కోటేశ్వరరావు, మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం ప్రారంభించిన ఎంపీడీఓ

**కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్11):**



ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు పేరువంచ గ్రామ పంచాయితీ లో విరాళాలు సేకర్ణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్ ప్రారంభించారు. వరద బాధితులకు సహాయం అందించాలని సమాజిక దృక్పథం తో ప్రతి గ్రామం నుండి ప్రజలు విరాళాలు ఇవ్వడానికి స్వచ్చందంగా ముందుకు రావాలి కోరారు.ఈ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి, కీసర రవీందర్ రెడ్డి,యువ నాయకులు కూడా పరిమి భరత్,ఈ.జి.యస్ రామిరెడ్డి,షేక్ సైదులు, చారి పంచాయతీ సిబ్బంది తరితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

-దగ్గరుండి భారీ నష్టాన్ని వివరిస్తున్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్
-రెండు చేతులు జోడించి సురక్షిత ప్రాంతానికి తరలించాలని వేడుకోలు
-నీటమునిగిన పంటలు, తెగిన చెరువులు, కొట్టుకుపోయిన రోడ్ల పరిశీలన
-రాకాసి తండాలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన బృందం సభ్యులు







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** సెప్టెంబర్ మొదటి రోజున పెను విధ్వంసం సృష్టించిన భారీ వర్షానికి నష్టపోయిన పంటలను రహదారులను నేలమట్టమైన ఇండ్లను పరిశీలించేందుకు కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి కీర్తీ ప్రతాఫ్ సింగ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ వరదలకు సంభవించిన నష్టాన్ని అంచనా వేసేందుకు తిరుమలయ పాలెం మండలంలోని బంధంపల్లి బీరోలు రాకాసి తండ గ్రామాలను సందర్శించి జరిగిన నష్టాన్ని బాధితుల ద్వారా తెలుసుకున్నారు.



గడిచిన 70 80 సంవత్సరాల్లో ఇంతటి భారీ వర్షం ఎప్పుడు చూడలేదని ఏకధాటిగా రెండు రోజులు కురిసిన ఎగువ ప్రాంతంలో 45 సెంటీమీటర్లు తిరుమలాయపాలెం మండలంలో 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో జనజీవనం అస్తవ్యస్తం కావటం ఆస్తి ప్రాణ నష్టం వాటిలిందని అధికారులు తెలిపారు. రాకాసి తండాలో జరిగిన నష్టం పై మండల అధికారులు తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో సిలార్ సాహెబ్ విద్యుత్ అధికారులు ఏర్పాటుచేసిన భారీ వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఛాయాచిత్రాలను ఏర్పాటు చేశారు వాటిని పరిశీలించి అందరి గ్రామంలోని ధ్వంసం పరిశీలించారు అనంతరం వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ పంట అంచనా పై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా అధికారులను సూచించారు. రాకాసి తండా గ్రామస్తులు సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. ఇక్కడ ఆకేరు పై సీతారామ కాల్వ బ్రిడ్జి ఇంజనీర్లు తప్పిదం వల్లే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంతో ఇంతటి భారీ నష్టం వాటిల్లిందని ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. సమగ్ర నివేదిక కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని వీలైనంత త్వరగా నష్టం అంచనాన్ని వేసి సహాయం అందేలా చూస్తామని వారు తెలిపినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో పాల్గొన్న కేంద్ర బృందం కీర్తి ప్రతాప్ సింగ్ మహేష్ కుమార్ శాంతినాథ్ శివప్ప ఎస్.కె కుష్ విహా రాష్ట్ర విపత్తుల నివారణ కమిషనర్ సురేంద్రనాథ్ డాక్టర్ శశివర్ధన్ రెడ్డి నియాల్ ఖన్సన్ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ జెసి మధుసూదన్ నాయక్ ఆర్డీవో గణేష్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తహసిల్దార్ పి వి. రామకృష్ణ ఎంపీడీవో సిలార్ సాహెబ్ మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి ఎంపీఓ సూర్యనారాయణ ఆర్ ఐ లు లహరి వీరయ్య పంచాయతీ కార్యదర్శి అనూష జూనియర్ అసిస్టెంట్ అజీజ్ పాల్గొన్నారు.

## రైట్ ఛాయిస్ కిరణ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్ :** రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ఆధ్వ ర్యంలో ము న్నేరు పరివా హక ప్రాంత వరద బాధితులకు నిత్యావసరాలు, గృహ సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. వరద ముంపుకు తీవ్రంగా గురైన రాకాసి తండా, జల్లేపల్లి, కరుణగిరి ప్రాంతాల్లో కిరణ్ పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. సుమారు 500 పైగా కుటుంబాలకు కావాల్సిన దుప్పట్లు, వంట గిన్నెలు, చాపలు, ఆహారపొట్లలు , మంచినీటి పాకెట్లను బాధితులకు అందించారు. పొంగులేటి శ్రీనన్న పిలుపుతో జిల్లా వ్యాప్తంగా తమ రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో బాధితులకు కావాల్సిన సహాయక చర్యలతో పాటు ఆహార పానీ యాలను పంపిణీ చేస్తున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనురాధ, లక్ష్మి, శ్రావణ్, అరవింద్, రాజు, రియాజ్ పాల్గొన్నారు

## శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ రాజీవ్ స్వగృహ 16వ బ్లాక్ నందు 1,000 మందిరికి మహా అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 11:-** ఖమ్మం నగరంలో సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ రాజీవ్ స్వగృహ 16వ బ్లాక్ నందు మహా అన్నప్రసాన్న కార్యక్రమం శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఏఎం.సీ రిటైల్ కూరగాయల మార్కెట్ కమిటీ తోట రామారావు ఆధ్వర్యంలో జరుపుతున్న యువతకుతో కూడా చేస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం సుమారు వెయ్యి మందికి రాజీవ్ స్వగృహలోని 16 బ్లాక్ నందు నిర్వహించినారు ఈ సందర్భంగా తోటరామారావు మాట్లాడుతూ గణేశుని అన్నదాన కార్యక్రమం ఈ సందర్భంగా ఆయన అన్నారు ఎంతో అదృష్టం అని ఎంతో తనకు తోచినంత సేవ చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పజల్, కొండలు,కర్ణాట సాయి సాయి, జానీ నాగయ్య సిహెచ్ నరేష్ సతీష్, జి.వి.ఆర్ దొండ రోహన్ హరికృష్ణ గణేష్ పాషా లక్ష్మణ్ రాము సేటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఫొటోగ్రాఫర్‌లకి ఆర్థిక సాయం



**కల్లూరు సూర్య న్యూస్( సెప్టెంబర్ 11):** పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన మెట్రో స్టూడియో హబీబ్ కి ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు నాగరాజు దేవర,తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా 25 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మూడు వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులు అందించారు.వర్షా బావ పరిస్థితుల వల్ల ఇంట్లోకి నీరు చేరి కెమెరా బ్యాగులు నిత్యవసర వస్తువులు తడిసి ఇంట్లో ఉండటానికి వీల్లేని పరిస్థితుల్లో మండల ఫోటో గ్రాఫర్ల కమిటీకి తెలియజేశారు.వెంటనే మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి రోజ్ వేణు పరిస్థితిని పరిశీలించి ఫోటో,వీడియోల ద్వారా జిల్లా కమిటీకి తెలియజేయడంతో జిల్లా కమిటీ స్పందించి ఖమ్మం జూబ్లీ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన వరద బాధిత ఫోటోగ్రాఫర్స్ కార్యక్రమంలో మెట్రో హబీబ్,పాషా కి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. మొదటి విడతలో పేరువంచ గ్రామానికి చెందిన పాషా కి 35 వేల రూపాయలు, మండల సభ్యులు ఐదువేల రూపాయలు మొత్తం 40 వేల రూపాయలు,రెండో విడతలో హబీబ్ కి 25 వేల రూపాయలు ఇవ్వటం జరిగిందని తెలియజేశారు.ఇట్టి విషయంపై మండల కమిటీకి జిల్లా కమిటీకి మెట్రో హబీబ్,పేరువంచ పాషా కృతజ్ఞతలు తెలియజేశారు.సానుకూలంగా స్పందించిన జిల్లా కమిటీకి అధ్యక్ష, కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు.

## వరద బాధితులు అండగా 'నా ఖమ్మం కోసం నేను' అంటున్న బోనకల్ దాతలు




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మంలో సంభవించిన మున్నేరు వరదలతో సర్వం కోల్పోయిన బాధితు లకు అండగా నిల ఎద్దామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ 'నా ఖమ్మం కోసం నేను' అనే కా ర్యక్రమం కు బోనకల్ కు చెందిన దాతలు బోనకల్ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు 75 కిలోల బియ్యం, మాజీ జెడ్పిటిసి సభ్యులు బానోతు కొండ రూ. 5000 లు, విద్యుత్ ఉద్యోగి జమీర్ 25 కేజీల బియ్యం విరాళాలుగా అందించేందుకు మేము సైతం అంటూ వరద బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చి తమ సహాయాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి దామాల కిరణ్ కు బుధవారం అందించారు. ఖమ్మంలో మున్నేరు వరద ఉధృతికి సర్వం కోల్పోయిన బాధితులకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అండగా నిలిచి విరాళాలు అందించిన బోనకల్ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బానోతు కొండ, విద్యుత్ ఉద్యోగి జమీర్ లను బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం తరఫున పంచాయతీ కార్యదర్శి దామాల కిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులను ఆపలేనప్పటికీ ఆ విపత్తుల్లో నష్టపోయిన బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఖమ్మంలోని వరద బాధితులకు అండగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అండగా నిలిచిన బోనకల్ దాతల స్ఫూర్తితో మానవతా దృక్పథంతో దాతృత్వం చాటుకునేందుకు మరింతమంది విరాళ దాతలు ముందుకు రావాలనిపిలుపునిచ్చారు.

# చిల్డ్రన్స్ సెలబ్రేషన్స్, ఫాదర్స్ సపోర్ట్

## గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా పూజల నిర్వహిస్తున్న పిల్లలు



దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని ఎయిర్టెల్ టవర్ రోడ్లో చిన్నపిల్లలు గణపతి నవరాత్రులు వేడుకలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మికంగా నిర్వహిస్తున్నారు.గత సంవత్సరాల క్రితం ఒక్క అడుగుతో ప్రారంభమైన వినాయకుడి విగ్రహం, నేడు నాలుగు అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు, ఆ వీధి పిల్లలంతా ఏకమై డెసిషన్స్ తీసుకుంటే, పిల్లల తండ్రుల సపోర్ట్‌తో మరింత ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగానే కుంకుమ పూజ, హనుమాన్ చాలీసా పారాయణం వంటి కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. దాంతోపాటుగా గణపతి మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇదంతా చూసిన భక్తులు చిన్నపిల్లలను మెచ్చుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పిల్లలు చైత్ర భువన్, మనోజ్ఞ, ప్రజ్ఞ, చైతన్య కృష్ణ, ప్రవీణ్, కుషల్, విజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫైనాన్స్ ప్లానింగ్ కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎంపిక

## శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ ప్లానింగ్ కమిటీ సభ్యునిగా రాందాస్ నాయక్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగూడెం ఎదురుగడ్డలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు లాలు నాయక్, మాజీ సర్పంచ్ బానోతు శాంతిలాల్, మాజీ ఉపసర్పంచ్ బానోతు కిషన్ నాయక్, మండల నాయకులు లచ్చు నాయక్, సపావత్ నరేష్ నాయక్, అజ్మీరా బాలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)– సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఏలూరి భవన్‌లోబుధవారం ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భగా జరిగిన సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మా చర్ల భారతి పాల్గొని మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు అని అన్నారు. మహిళా సంఘం పిలుపు లో పాల్గొని జమిందార్ జాగీరు దారు, ఇసునూరు దేశ్ముకుకు వ్యతిరేకంగా గళమెత్తిన వీర వనిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్,అబ్బాస్, మన్యం మోహన్ రావు, జైబున్నిసా, ఆలేటి సంధ్య, మునిగాంటి లక్ష్మి, మరియా,మమత శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు పునరాలోచన చేయాలి





## వర్గీకరణ వద్దు - ఐక్యతే ముద్దు...

## క్రిమిలేయర్ ముసుగులో రిజర్వేషన్ ఎత్తివేతకు కుట్ర....

## ఎస్సీ వర్గీకరణ జిల్లా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్.మధుసూదన్

కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)– దళితుల మధ్య చిచ్చుపెట్టే ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు పునరాలోచన చేయాలని, క్రిమిలేయర్ ముసుగులో రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్రగా తాము భావిస్తున్నామని, ఐక్యంగా ఉన్న దళితులను విడదీయడానికి కుట్ర జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ సబ్బారపు మధుసూదన్ అన్నారు.ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలోని కలెక్టర్ కార్యాలయాలు ముందు జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మూడు గంటల పాటు నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయడానికి మాలలు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ సలహాదారులు గిద్ద పరంజ్యోతి రావు,దాసరి నాగేశ్వరరావు,వాసుమల్ల సుందర్రావు,తోటమల్ల రమణమూర్తి, కో కన్వీనర్లు ఏడెల్లి గణపతి, కూరపాటి రవీందర్, దారా చిరంజీవి, తుంపిరి శివ, దాసరి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కాలువ రామారావు,గందూరి శ్రీను, కాలే రాజేష్, కాలువ గోపాలస్వామి, ముగిత్యాల భాస్కర్, గొర్రె ముచ్చు సుధాకర్, ఆళ్ల ప్రేమ్ కుమార్, దాసరి అశోక్, గుంజి సందీప్, ఎర్రపోతు కళ్యాణ్ కుమార్, తప్పిట నిశ్చల్, జిల్లా మహిళా కో కన్వీనర్లు మెరుగు అనసూయ,నక్క సృజన,మంద లత,ముద్దమల్ల రోహిణి దేవి,దారా లక్ష్మి,కోశాధికారి సబ్బారపు నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సామాగ్రి పంపిణీకి టెండర్లు పిలిచారా?

## నిబంధనలు పాటించారా లేదా ?

## మున్సిపాలిటీలో అనేక కొనుగోలుకు టెండర్లు లేకుండా గోల్మాల్ గోవిందం

## కమిషనర్ స్పష్టం చేయాలి

## సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డుల్లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు రైన్ కోట్స్ ఇతర రక్షణ సామాగ్రి లేటుగా ఆయన వర్షాకాలం ముగిస్తున్నప్పటికీ పంపిణీ చేయడం హర్షనీయమని సేవ్ కొత్తడం సేవ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. కానీ ఆ వస్తువుల కొనుగోలులో నిబంధనలు పాటించారా లేదా టెండర్లు పిలిచారా లేదా పిలువకపోతే ఎందుకు పిలవలేదు ఏ ప్రాతిపదికన సామాగ్రి కొనుగోలు చేశారో మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో ఓపెన్ టెండర్లు పిలవకుండా అనేక వస్తువుల కొనుగోలు చేస్తూ గోల్మాల్ గోవిందానికి పాల్పడుతున్నారని ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న పనితీరును 36 వార్డుల ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని మరో రెండు మూడు నెలలు పాలకవర్గం ఉంటుందని ఈ కాలంలో మరింత ప్రజలు పనితీరును పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో మున్సిపాలిటీలో జరిగిన ప్రతి పనిపై ప్రతి టెండర్ పై ప్రతి వస్తువు కొనుగోలుపై సమాధానం చెప్పిస్తామని ఆయన హెచ్చరించారు. అధికారుల అండదండతో మున్సిపల్ పాలకవర్గం లైసెన్సుడు దొంగతనాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# వెంగళరావు సాగర్ కుడికాలుకు భారీ గండి



## వృధాగా పోతున్న నీళ్ళు

## ఆందోళనలో కుడి కాలువ ఆయకట్టు రైతులు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని సీతాయిగూడెం, దామరచర్ల, గ్రామాల మధ్యగల వెంగలరాయ సాగర్ ప్రాజెక్టు కుడికాలువకు బుధవారం భారీ గండి పడి నీళ్లు వృధాగా పోతున్నాయి. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పైనుంచి వచ్చిన వరద నీరు ప్రాజెక్టులోకి చేరుతుంది. ప్రాజెక్ట్ అలుగు రెండు సంవత్సరాల క్రితం ధ్వంసంఅయింది. ధ్వంసం అయిన పక్కనుంచి కుడికాలు నీళ్లు వచ్చే ప్రాంతంలో భారీ కోతకు గురై భారీ గండి పడింది. దీంతో ప్రాజెక్టులో ఉన్న నీళ్ళు మొత్తం వృధాగా పోతున్నాయి. గండిని పూడ్చుడానికి కుడికాలువ కింద ఉన్న రైతులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. దీంతో తిప్పనపల్లి, మహమ్మద్ నగర్, గ్రామాలకు చెందిన 1100 ఎకరాలకు నీళ్ల అందే పరిస్థితి లేకుండా పోయింది. గండి పడిన విషయాన్ని రైతులు వెంటనే ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఐబీ ఈఈ అర్జును డి కృష్ణ శంకర్, ఏఈ గండి పడిన ప్రదేశానికి చేరుకున్నారు నీటి ఉధృతి బాగా ఉండటంతో గండి పూడ్చే అవకాశం లేదని అధికారులు అంటున్నారు. ప్రాజెక్టులో రెండు అడుగుల నీళ్లు తగ్గితే గండి పూడుస్తామని ఐబిఈఈ అర్జున్ చెప్పారు. ప్రాజెక్టు పరిధిలో 22 వందల ఎకరాల మేరకు ఆయకట్టు భూమి ఉంది. అలుగు ధ్వంసమైనప్పటి నుంచి కేవలం రెండు వేల ఎకరాలు వరకు మాత్రమే నీళ్ళు అందుతున్నాయి.

## గండి పూడ్చే ప్రయత్నాలు చేస్తున్నాం ఐ బి ఈఈ అర్జున్

కాలువకు నీళ్ల వచ్చే ప్రాంతంలో భారీగా గండిపడింది. గండిని పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నాము నీటి వృద్ధితి బాగుండటంతో వీలు పడటం లేదన్నారు. నీటి వృద్ధితి తగ్గగానే వెంటనే గండి పూడ్చివేస్తాం రైతులు ఇబ్బంది పడొద్దు. ష్లడ్ డ్యామేజీ గ్రాండ్స్ తో గండి పూడ్చే పనులు చేపడుతామని తెలిపారు.



## సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల మండల కేంద్రంలో సుభాష్ నగర్ వరసిద్ధి వినాయకుడి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన



కార్యక్రమ దాత కోడూరి శ్యామ్, సువర్ణ, కుమారులు అరవిందు,చరణ్, సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య(మేజర్ న్యూస్)–** అన్నం పరబ్రహ్మ స్వరూపం అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని 26వార్డు హనుమాన్ బస్తిలో జరుగుతున్న గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 31 వార్డు రైటర్ బస్తి వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా ఐఎన్టీయుసి ఏరియా సెక్రటరీ ఎంఏ రజాక్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మతిన్ తదితరులు, విగ్రహ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఐద్వా ఇల్లందు మండల అధ్యక్షా, కార్యదర్శుల ఎన్నిక





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఇల్లందు మండల 8వ మహాసభ లోబుధవారం అధ్యక్ష కార్యదర్శులు గా మునిగంటి లక్ష్మీ, ఆలేటి సంధ్యలు ఎన్నికయ్యారు. వారితో పాటు ఆఫీసు బేరర్స్ గా తాళ్లూరి పద్మ, తాండ్ర కాంతమ్మ, కడారి వెంకటమ్మ, జైబున్నిసా,నాగమణి, మీనాక్షి మన్యం మమత, సుజాత, కోటమ్మ, ములుగు భాగ్యలక్ష్మిల తోపాటు 21మందిని ఎంపిక చేసినట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి ప్రకటించారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాలు





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో కొలువుదీరిన గణపతి మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రామాలయం వద్ద వ్యాపారస్తులు గౌరిశెట్టి నాగభూషణరావు భారతమ్మ, గౌరిశెట్టి శ్రీనివాసరావు విజయ లలిత దంపతులు అలాగే భగత్ సింగ్ సెంటర్లో ఏర్పాటుచేసిన మండపం వద్ద హనుమాన్ సేన అలాగే గణేష్ ఉత్సవ కమిటీ, అలాగే మర్కోడు రామాలయం వద్ద వెలిశాల రామ్మూర్తి పద్మావతి కార్తీక్ ప్రియాంక అలాగే మర్కోడు ఎస్సీ కాలనీ గణపతి మండపం వద్ద కీసరి రమేష్ శిరీష బమ్మెర సారయ్య మేఘన దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీ గణపతి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మికతతో పాటు ఆత్మ తృప్తి లభిస్తుందని అన్నారుఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్తులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అబ్బు నాగేశ్వరరావు అనుమోలు వెంకటేశ్వరరావు నరెడ్ల వెంకన్న సంకా ప్రభాకర్ సిరినోముల వజ్రేశ్వరరావు బూరుగడ్డ రాములు తెలగాని శ్రీనివాస్ పోకల శ్రీనివాస్ మంత్రి కృష్ణార్జున్ హనుమాన్ సేన ఉత్సవ కమిటీ మంద సంపత్ , మందసాయి పానుగంటి సతీష్, దీకొండమల్లేష్, యాసారపు కళ్యాణ్ గణేష్, సంకాకిరణ్, బూరుగడ్డ వెంకటేష్, మద్దెల వెంకటేశ్వర్లు సత్యమోజు, పరమేష్, జగదీష్, సాగర్సన్ని, వినయ్, సందీప్, నవీన్,సాగర్, సంపత్, బన్ని, దుర్గేష్, శోభన్ ప్రశాంత్ నరెడ్ల సతీష్ రంజిత్ వినోద్ సంపత్ సతీష్ సురేష్ రాంబాబు హరీష్ సతీష్ నవీన్ కందిమల్ల సతీష్, తాళ్లపల్లి నాగేష్, మల్లికార్జున్ బుర్ర రాంబాబు, తాటికొండ వెంకటాచారి, సాంబయ్య, సుబ్బారావు, నవీన్, శ్రావణ్, కాజపోయిన వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, సతీష్, రవి, వై సతీష్, సాగర్ కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

### కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,పింగళి నరేష్..

**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–** అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,పింగళి నరేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు ఎన్జీఓఎస్ కాలనీలో వాయిసేనా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అష్ట వినాయక మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాలనీలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల వేదిక విషయంలో కొందరు నాయకులు ఆ స్థలం మాదే అంటూ వివాదం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో కాంగ్రెస్ నాయకులు పింగళి



నరేష్ సహకారంతో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులను జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులు జిఆర్ బాబు, సుబ్బారావు, శబరీష్, నవతేజ,శ్రీహర్ష, మనోజ్, మాధవ్, కిరణ్, సతిష్, వరుణ్, విక్కీ, అవినాష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### ఐఎఫ్టియు నాయకులు.

### మృతదేహానికి నివాళు లర్పించిన తోటి ఉద్యోగస్తులు





**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సోలార్ పవర్ ప్లాంట్ లో ఇలియోజ్ సెక్యూరిటీ ఏజెన్సీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న తాండ్ర సతీష్ (36)డెంగ్యూ జ్వరంతో ఆకస్మిక మృతి పట్ల ఏరియా ఐఎఫ్టియు నాయకులు యస్ డి నాసర్ పాషా, అంగోత్ మంగీలాల్ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతో చురుకైన సతీష్ అందరితో ఎంతో స్నేహభావంగా ఉండే వాడని ఊహించని డెంగ్యూ జ్వరంతో మృత్యువాత పడ్డాడని ఆవేదన వ్యక్తం చేసారు. సతీష్ మృతితో దిక్కులేని వారైనా ఆయన కుటుంబాన్ని సెక్యూరిటీ ఏజెన్సీ, సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఐఎఫ్టియు అనుబంధ సోలార్ సెక్యూరిటీ గార్డులు, చల్ల కాంతారావు ఆధ్వర్యంలో గార్డులు సతీష్ నివాసంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సోలార్ పవర్ ప్లాంట్ అధికారులు సతీష్ భౌతికని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇలియోజ పవర్ సెక్యూరిటీ గార్డ్స్ చల్లా కాంతారావు, డి దేవేందర్, పి వీరస్వామి, బత్తుల చంద్రం ,ఎం కృష్ణ, పి శ్రీనివాసరావు ,ఆర్ శ్రీకాంత్ ,జి ప్రేమ్ కుమార్, టెక్నీషియన్స్ సతీష్,ఈశ్వర్, సాయి,ఇలియాజ్ సిద్ధార్థ ఏ శ్రీను, అరవింద ,హరీష్, వాషింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ బ్రహ్మయ్య

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**గొల్లగూడెం చింతల బజార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని వాసు, గొల్లగూడెం



గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## జేకెఓసి నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ ను ఘనంగా సన్మానించిన ఎఐటియుసి ప్రతినిధి బృందం

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ గుర్తింపు సంఘం సర్టిఫికేట్ తిసుకున్న సందర్భంగా బుధవారం స్థానిక జేకెఓసి కార్మికులను కలిసి అలాయి బలాయి తీసుకుని సర్టిఫికేట్ వచ్చిన సందర్భంగా కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎఐటియుసి ప్రతినిధి బృందంఆధ్వర్యంలో జేకెఓసికి నూతనంగా వచ్చిన ప్రాజెక్ట్ ఆఫీసర్ కె కృష్ణ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసిసన్మానించారు. శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు కృష్ణ మోహన్, పులి పూర్ణచంద్రరావు, చెన్నయ్య,శివప్రసాద్, సుధాకర్ లు ప్రాజెక్టు ఆఫీసర్ గా నూతనంగా వచ్చిన కే. కృష్ణమోహన్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ జేకెఓసి కార్మికుల సమస్యలు వాటి పరిష్కారానికి నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు. నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్ కె కృష్ణమోహన్ స్పందిస్తూ ప్రస్తుతం నడుస్తున్న ఓసి కాలపరిమితి, ఉత్పత్తి రక్షణకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. గుర్తింపు సంఘంగా మాపై బురతర భాధ్యత ఉన్నదని సమస్యల పరిష్కారంలో కంపెనీ, యునియన్ కలిసి మెలిసి ముందుకు తీసుకుని పోవాలని సూచించారు. నూతన



ప్రాజెక్టును త్వరగతిన ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈసందర్భంగా కృష్ణ మోహన్ సానుకూలంగా స్పందించి నూతన ఓసి అతిత్వరలో అడ్డంకులు తొలగనున్నాయని తెలిపారు. కార్మికుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించె విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, సహయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఫిట్ కార్యదర్శి సంజీవ చారి, సహయ కార్యదర్శులు బొల్లేద్దుల శ్రీనివాస్, చిక్కా శ్రీనివాస్, షిఫ్ట్ ఇంచార్జిలు వాంకుడోత్ రమేష్ కుమార్, ప్రతాప్ కుమార్, ఆర్ పైడి రాజు, అమ్మా ఆంజనేయులు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మైహిపాల్, సూరజ్ కుమార్, సురేష్ బాబు, గోపిసింగ్, వంగా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో విఘ్నేశ్వరుని అన్నదాన కార్యక్రమం

### పాల్గొన్న కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీపరిధిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెంలో వినాయక చవితి సందర్భంగా ఐదవ రోజు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, కుమార్, రాము, పవన్, చరణ్, గోపాల్, వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకై సమావేశం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలకై మండల విద్యాశాఖ అధికారి రామ్ సింగ్ అధ్యక్షతన సమావేశం బుదవారం నిర్వహించారు. వివిధ క్రీడలకై నిర్వహణ నిర్ధారణ అర్హత అండర్ 14 వేదిక టేకులపల్లి ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించబడుతుందని, అర్హత గల విద్యార్థిని విద్యార్థులను గుర్తించి, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కొత్తగూడెంలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్, రవి ,రంగారావు, రామచంద్ర సింగ్, సీనియర్ ఉపాధ్యాయులు బుగ్గ వెంకటేశ్వర్లు, శేఖర్,మోతిలాల్, మంజిలాల్, మదన్ సీతాదేవి,నాగలక్ష్మి, శంకర్, మహేష్, బానోత్ భాస్కర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు, సిఐటియు పోరాట ఫలితం

### 35 కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకుంటామని సింగరేణి యాజమాన్యం హామీ.

### ఆందోళన ను విరమించిన సోలార్ కాంట్రాక్ట్ కార్మికులు

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఐఎఫ్టియు సిఐటియు ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ కార్మికుల పోరాట ఫలితంగా సోలార్ కార్మికులకు న్యాయం చేస్తామని పర్సనల్ మేనేజర్ మోహన్ రావు హామీ ఇవ్వడంతో బుధవారం సోలార్ ప్లాంట్ కార్మికులు తమ ఆందోళనలు విరమించారు .ఇల్లెందు, సోలార్ ప్లాంట్‌లో గత 8 నెలలుగా పనిచేస్తున్న 35 మంది, సెక్యూరిటీ గార్డులను 3వ తారీకున సెల్ ఫోన్ మెసేజ్ ద్వారా ఉద్యోగాలు తొలగించారని ఐ ఎఫ్ టు యు సి ఐ టి యు మాజీ ప్రజా ప్రతినిధులు తెలిపారు. బుధవారం ఇల్లందు జిఎం ఆఫీస్ ఆవరణలో, పర్సనల్ మేనేజర్ మోహన్ రావు తో, ప్రజా ప్రతినిధులు యూనియన్ నాయకులు, షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ తో చర్చలు జరిపడం తో చర్చలు ఫలించాయి. దీంతో సోలార్ ప్లాంట్ లో ఏ కాంట్రాక్టు పద్ద ఈ 35 మంది కార్మికులకు ప్రియారిటి ఇస్తామని,ఈ సోలార్ ప్లాంట్ లోనే పై అధికారులకు నోటీసు ఇచ్చి వారం రోజుల్లో వారి యొక్క సమాధానాలు తెలియజేస్తామని ఎస్ ఓ2 జిఎం చెప్పారని



నేతలు తెలిపారు. పూసపల్లి ఓసి లో కూడా ఫస్ట్ ప్రిఫరెన్స్ ఈ 35 మంది కార్మికులకు ఇస్తామని సింగరేణి జిఎం పర్సనల్ మోహన్ రావు హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు.గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న వివిధ రకాల ఆందోళనలను బుధవారం తో విరమించడం జరిగిందని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి జడ్పిటిసి జగన్,ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్,పోలంపల్లి సర్పంచ్ గూగులోతు సక్రు,భాగ్యనగర్ తండా సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు తేజ, సక్రు, సెక్యూరిటీ కార్డులు, గాంధీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు సామాగ్రి వితరణ



**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా మం డలంలోని ఉల్వనూరుగ్రామానికి చెందిన 60 కుటుంబాలు ఇళ్ళు నీటిలో మునిగి పోయా యి. దీని మూలంగా 60 కుటుంబాల వారు కట్టుబట్టలతో మిగిలారు. పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి కనీసం నిత్యవసర వస్తువులు కూడా లేని పరిస్థితి ఎదురైంది. దీంతో పాల్వంచకు చెందిన జర్న లిస్టులు షేక్ నజీర్, కటుకూరి మహేష్, సందీప్ తదిత రులు బుధవారం 60 కుటుంబాలకు 10రకాల నిత్యవసర వస్తువులతో పాటు 10కిలోల బియ్యం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలి స్టు అనుముల గుర్తి అబ్బురాం, తలారి రవికుమార్, గాడేపల్లి వీరభద్రం, ప్రజా పందా మాస్ లైన్ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, గ్రామ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ పలువురు స్థానికులు పాల్గొన్నారు. జర్నలిస్టుల సేవా భవాన్ని పలువురు కొనియాడారు.



## రెస్క్యూస్టేషన్‌పరిధిలో ఉన్న క్వార్టర్స్ ఖాళీ చేయాలనడం సరైందికాదు

### క్వార్టర్లను ఖాళీ చేయించకుండా నిలిపివేయాలి

### ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** - సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రెస్క్యూస్టేషన్ పరిధిలో ఉన్న క్వార్టర్స్‌ను ఖాళీ చేయాలన్న యాజమాన్యం, క్వార్టర్స్‌ను ఖాళీ చేయించకుండా ఆపాలని రెస్క్యూ మెంబర్స్ ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్‌కు వినతి పత్రం అందించారు. అలాగే సింగరేణి సంస్థ ఏరియా పరిధిలో ఉన్న రెస్క్యూస్టేషన్ ఉద్యోగులు, రెస్క్యూ సిబ్బంది గత 30 యేళ్ళ కాలంగా సదరు క్వార్టర్స్‌లోనే నివాసముంటున్నామని తెలిపారు. తామందరం సింగరేణి సంస్థలో, బయట అత్యవసర సమయాల్లో రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొని ఆస్థులను, ఎంతో ప్రాణాలను కాపాడగలిగామన్నారు.



ఇటివల కాలంలో ఏరియా జిఎం ఆఫీస్‌ను రెస్క్యూస్టేషన్ ఆవరణలో కొత్తగా నిర్మాణం చేయడం జరిగిందని, అది సరిపోదని రెస్క్యూస్టేషన్ బిల్డింగ్, పివికె-5 ఇంక్లైన్‌లో రూ.20 లోలు వెచ్చించి మరమత్తులు చేయించడం జరిగిందని తెలిపారు. ఏరియా జిఎం ఆఫీస్, నూతన క్వార్టర్స్ రెస్క్యూస్టేషన్ సమీపంకు వస్తున్నందున తాము ఎంతో సంతోషించామని తెలిపారు. అయితే తాము చాలా సంవత్సరములుగా అక్కడే నివాసముంటున్నామని ప్రస్తుతం తమను క్వార్టర్స్ ఖాళీ చేసి వేరే క్వార్టర్స్‌కు వెళ్లడం చాలా ఖర్చుతో కూడుకున్న పని అని ప్రస్తుతం ఉన్న క్వార్టర్స్‌లో ప్రశాంతంగా ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకతలో పాల్పంచుకుంటూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. తమను అక్కడి నుండి ఖాళీ చేయిస్తారనే విషయం తెలుసుకొని బాధ పడుతున్నామని, మన:శ్శాంతి లేకుండా పోతుందని తెలిపారు. ఇన్నేళ్ళూ మేము రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొని, నిస్వార్థ సేవలు అందించినందుకు తమకు ఇచ్చే ప్రతిఫలం ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దుర్గాసింగ్, ఏం.పెద్దలు, కే.నర్సింగరావు, జె.శ్రీనివాస్, నరేష్, నగేష్, సాయిసందీప్, జోసఫ్ కిషోర్, ఓ.సత్యనారాయణ, సుశీల్, ఎం.కొమురయ్య, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుకి పేదరికం అడ్డుకారాదు

### సీనియర్ లయన్స్ క్లబ్ మెంబర్ కోనేరు పూర్ణచంద్రరావు



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – చదువుకి పేదరికం అడ్డుకారాదని సీనియర్ లయన్స్ క్లబ్ మెంబర్ కోనేరు పూర్ణచంద్రరావు అన్నారు. బుధవారం మండలంలోని బాబుక్యాంప్‌లో నివాసం ఉంటున్న కొర్లపాటి శైలజ నివాసానికి వెళ్లి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుతం బస్ చార్జీలు, చదువుకోడానికి బుక్స్ మెటీరియల్‌కి సంబంధించి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సీనియర్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, కోనేరు నాగేశ్వరరావు దృష్టికి రాగాఆర్థిక సహాయం అందచేవారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి మాట్లాడుతూ శైలజ కూలీపనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తపనతో చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, భర్త లేకపోయినా తను పూర్తి బాధ్యత తీసుకుని చదివిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో పెద్ద కుమార్తె కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో బీటెక్ ద్వితీయ సంవత్సరం, రెండవ కుమార్తె పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా మూడవ సంవత్సరం చదువుతున్నారు. ఆ విద్యార్థుల యొక్క ఉన్నత చదువులకై ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి భరోసా కల్పించిన సీనియర్ లయన్ మెంబర్స్ కోనేరు పూర్ణచందర్రావు, కోనేరు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కూడా కోనేరు ట్రస్టుద్వారా, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్‌చంద్, జోన్ చైర్పర్సన్ మన్నెం జోహార్‌రెడ్డి, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

### ఉత్తమ ఫలితాలు సాధించాలి :ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్)–** మండలపరిధిలోని వెంకటాద్రిగూడెంగ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భగా పిల్లలకు బాలింతలకు పంపిణీ చేస్తున్న కోడిగుడ్లు, పాలు, పౌష్టిక ఆహారం నాణ్యతను పరిశీలించారు.అంగన్వాడీ టీచర్ ద్వారా పాఠశాల భవనం పాతదై శిదిలావస్థకు చేరి భయంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం తో వెంటనే పాట భవానాన్ని కూలగొట్టి నూతన అంగన్వాడీ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామంలో ప్రభుత్వ అప్పర్ ప్రైమర్ స్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని కోరారు. విధి నిర్వహణలో మొబైల్ ఫోన్ వాడకూడదని, చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విద్యాభివృద్ధికి ఏ ఇబ్బంది లేకుండా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్థకు వచ్చిన లాభాల్లో 35% కార్మికులకు చెల్లించాలి

### టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ సెక్రెటరీ కాపుకృష్ణ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించి, వచ్చిన లాభాల్లో కార్మికులకు 35% కార్మికులకు వెంటనే చెల్లించాలని టీబిజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ సెక్రెటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రంలు డిమాండ్ చేశారు. బుధవారం రామవరంలోని టీబిజీకేఎస్ ఆఫీసులో ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన టీబీజీకేఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాపు కృష్ణ పాల్గొని మాట్లాడారు. నేటి వరకు కూడా సంస్థకు వచ్చిన లాభాలు ఎంత వచ్చినవి అని ప్రకటన చేయలేదు ప్రకటన చేసి 35%కార్మికులకు వెంటనే చెల్లించాలని టీబిజికేఎస్ ఆధ్వర్యంలో కార్మికుల ద్వారా పోస్టల్‌కార్డుని రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ వసికర్ల కిరణ్, కాగితపు విజయకుమార్, మీసాల మురళి, పిట్ సెక్రటరీలు తిరుపతి, ఆంజనేయులు, సూరజ్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు గణేష్ మండపాల్లో అన్నదానం

### పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కోనేరు





**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)** – గణేష్ నవరాత్రుల సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాల్లో బుధవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడెంలోని కూలీలైన్, బూడిదగడ్డ, రైటర్‌బస్తి, గొల్లగూడెంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ముఖ్యఅతిథిగా పాల్గొన్ని అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డులలోని ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఇంటర్నెట్

### గ్రామాల్లో మూడు నెలల పాటు టెస్టింగ్



**హైదరాబాద్, సూర్య (మేజర్‌న్యూస్)** : సీటీ జనం మొదలుకొని రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే ప్రజల వరకూ ప్రతి ఇంటికీ హైస్పీడ్ క్వాలిటీ ఇంటర్నెట్ అందించేందుకు సర్కారు కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా గ్రామాల్లో మూడు నెలల పాటు ఇంటర్నెట్ సర్వీస్ టెస్టింగ్కు రెడీ అయింది. ఆ మూడు నెలలు పైలెట్ ప్రాజెక్టు కింద ఫ్రీగా ఇంటర్నెట్ సర్వీసులతో పాటు కేబుల్ టీవీ ప్రసారాలను అందించనుంది. ఆ తర్వాత అతి తక్కువ ధరకే ఆ సర్వీసులను ప్రొవైడ్ చేయనుంది. టీఫైబర్ గ్రిడ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అందించనున్న ఈ సేవలను ప్రైవేట్ సంస్థల ద్వారా ప్రజలకు చేర్చాలని సర్కారు భావిస్తున్నది. అందుకు అనుగుణంగా టెస్టింగ్ కోసం ఇప్పటికే టీఫైబర్ తరఫున తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ (టీజీటీఎస్) కొద్ది రోజుల క్రితం షార్టర్మ్ టెండర్లను ఆహ్వానించింది. బిడ్ దాఖలు చేసిన కంపెనీలు ఈ నెల13న ప్రజెంటేషన్ఇవ్వనున్నాయి. ఎంపికైన సంస్థలతో మూడు నెలలపాటు టీఫైబర్ ఒప్పందం చేసుకుని హైస్పీడ్ ఇంటర్నెట్తో పాటు కేబుల్ టీవీ ప్రసారాలను అందించనుంది. ఆ తర్వాత కూడా సంస్థలు తమ ఒప్పందాన్ని పొడిగించుకునే అవకాశం కల్పించింది. మొత్తం మీద 33 జిల్లాలను 10 జోన్లుగా విభజించి ఇంటర్నెట్ను ప్రజల గుమ్మం వరకు తీసుకెళ్తారు. ఈ టెస్టింగ్ అయిపోయిన తర్వాత అతి తక్కువ ధరకే ప్రజలకు ఇంటర్నెట్, కేబుల్ టీవీ సర్వీసులను సర్కారు అందించనుంది. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలు లబ్ధి పొందేలా ఈ స్కీంను సర్కారు తీసుకొస్తున్నది.

### మూడు నెలలపాటు ఫ్రీ

ఇంటర్నెట్, కేబుల్ టీవీ ఇన్స్టాలేషన్ను సర్కారు ఫ్రీగా చేపట్టనుంది. టెండర్ల ద్వారా ఎంపికైన సంస్థకు ఇంటర్నెట్ ఇన్స్టాలేషన్, మారుమూల ప్రాంతాల వరకు ఓఎఫ్సీ కేబుల్స్ వేసి ప్రజలకు ఇంటర్నెట్ అందించే బాధ్యతలు అప్పగించనుంది. ఇందుకోసం సీపీఈ చార్జీలను టీఫైబర్ ద్వారా ప్రభుత్వం చెల్లించనుంది. తొలి మూడు నెలల పాటు సర్వీసులను ప్రజలకు ఫ్రీగా అందించనున్న సర్కారు.. ఆ చార్జీలను టెండర్లలో సెలెక్ట్ అయిన సర్వీస్ ప్రొవైడర్లకు చెల్లిస్తుంది. ఆ తర్వాత అతి తక్కువ ధరలకే ఇంటర్నెట్తో పాటు కేబుల్ టీవీ సర్వీస్లను అందిస్తుంది. గ్రామాల్లో నెట్వర్క్ కోసం ప్రత్యేకంగా గ్రిడ్ఏర్పాటు చేయనున్నారు. ఎంపికైన సంస్థలు టీఫైబర్ నెట్వర్క్ ఓఎఫ్సీ కేబుల్స్ ద్వారా గ్రామాల్లోని ఇండ్లకు కనెక్టివిటీని అందించాల్సి ఉంటుంది. లేదంటే గ్రామాల్లో ఇప్పటికే ఉన్న కేబుల్ ఆపరేటర్ల ద్వారా కూడా ఎంపికైన సంస్థలు ఒప్పందం చేసుకునేందుకు సర్కారు వెసులుబాటు కల్పించింది. అయితే సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్(ఎస్ఎల్ఏ)లో చేసుకున్న ఒప్పందాల ప్రకారం సర్వీస్లో ఫెయిల్ అయ్యే సంస్థలకు సర్కారు పెనాల్టీలు వేయనుంది. కేటగిరీని బట్టి 5 నుంచి 20 శాతం వరకు పెనాల్టీ విధించనుంది. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఇంటర్నెట్ సర్వీసులను అందించాలన్న ఉద్దేశంతోనే సర్కారు ఈ నిబంధన పెట్టింది.

### ప్రభుత్వ సంస్థలకు కూడా

ఎంపికైన సంస్థల ప్యాకేజీలో భాగంగా బేసిక్ టీవీ ఛానల్స్‌తో పాటు డబ్బులను చెల్లించే చానెళ్లనూ హెచ్‌డీ క్వాలిటీలో అందించాల్సి ఉంటుంది. కనీసం 20 ఎంబీపీఎస్ స్పీడ్ కు తగ్గకుండా ఇంటర్నెట్ అందించాలి. 500 జీబీ వరకు అదే స్పీడ్ ఇంటర్నెట్ ఇవ్వాలి. పరిమితి దాటితే 2 ఎంబీపీఎస్ స్పీడ్ తో ఇంటర్నెట్ సేవలు అందించాలి. అలాగే జీ2సీ (ప్రభుత్వం నుంచి పౌరులకు అందించే సేవలు) టీశాట్, రిమోట్ ఎడ్యుకేషన్ వంటి గవర్నమెంట్ టు గవర్నమెంట్ సేవలకూ ఇంటర్నెట్ సౌలతులను సంస్థలు మెరుగుపరచాల్సి ఉంటుంది. జీ2సీ సర్వీస్ ఒప్పందంలో భాగంగా గ్రామాల నుంచి పట్టణ స్థాయి.. వరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్.. అందించాల్సి ఉంటుంది. వీడియో కాన్ఫరెన్స్ కోసం ఒక్కో గ్రామంలో కెమెరాతో కూడిన 23 డిస్ప్లేలకు (గరిష్ఠంగా 5 డిస్ప్లేలకు ఇంటర్నెట్ ఇవ్వాలి. దానితో పాటు 27 డిస్ప్లేతో పాటు కీబోర్డు, మౌస్, టీవీ యాప్స్ అందజేయాలి. రిమోట్ యూజర్ శాంపిల్ కోసం ప్రతి గ్రామంలో ఐదు ట్యాబ్స్‌ను –ఇచ్చి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి.